## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

ANNIVERSARY CELEBRATIONS 3rd ANNIVERSARY

సంపుటి: 03 సంచిక : 07 బుధవారం, జులై 31, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2



# మా జన్మ ధన్యమైంది

## రుణమాఫీ రెండో విడత నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్

**రైతు రుణమాఫీతో లక్షలాది రైతుల ఇళ్లల్లో పండుగ.. మా చిత్తశుద్ధి, పరిపాలన దక్షతతో రుణమాఫీ చేసి చూపించాం**

**మా నిబద్ధతను భట్టి అన్న నిరూపించారని వెల్లడి .. రూ.6,190 కోట్ల చెక్కు రైతులకు అందజేత**

**హైదరాబాద్: రైతులకు రుణమాఫీతో తమ జన్మ ధన్యమైందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఏ రైతు కుటుంబంలోనూ విషాదం ఉండకూడదని, రైతులు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోకుండా ఆదుకోవాలనే ఉద్దేశంతో రైతు రుణమాఫీ చేస్తున్నామని చెప్పారు. ఈ మాఫీతో లక్షలాది మంది రైతుల ఇళ్లల్లో పండుగ వాతావరణం నెలకొందని అన్నారు.**




రైతు రుణమాఫీ రెండో విడతలో భాగంగా రూ.1.50 లక్షల్లోపు రుణమున్న రైతుల రుణమాఫీ కోసం రూ.6,190 కోట్ల నిధులను మంగళవారం ఆయన విడుదల చేశారు. 5.9 లక్షల కుటుంబాలకు చెందిన 6.4 లక్షల బ్యాంకు ఖాతాలకు సంబంధించిన చెక్కును రాష్ట్ర మంత్రుల చేతుల మీదుగా రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు.

**వ్యవసాయం పండుగ అని నిరూపించేందుకే**

'కార్పొరేట్లకు వేలాది కోట్ల రూపాయలను బ్యాంకులు అప్పులుగా ఇస్తే, నష్టాల పాలయ్యామంటూ తప్పుడు లెక్కలు చూపెట్టి రుణాలు ఎగ్గొట్టి దేశాలు విడిచి పారిపోతున్నారు. కానీ రైతులు మాత్రం తాను అప్పులపాలైనా పదిమందికి అన్నం పెట్టాలనే ఉద్దేశంతో రుణాలు తీసుకుంటారు. అప్పుల వాళ్లు ఇంటికొస్తే ఆత్మాభిమానం దెబ్బతిని సిరులు పండించే పొలాల్లోనే పురుగుల మందు తాగి చనిపోయిన ఘటనలు జరిగాయి. అందుకే వరంగల్ డిక్లరేషన్‌లో రైతు రుణమాఫీ ప్రకటించాం. సోనియా, రాహుల్‌గాంధీలిచ్చిన మాట మేరకు వ్యవసాయం దండగ కాదు పండుగ అని నిరూపించేందుకు

(మిగతా 2వ పేజీలో)



# బురద వరద ముంచేసింది

## కేరళలో మృత్యువిలయం.. 123 మంది బలి

వయనాడ్ (కేరళ): ఘోర కలి. మాటలకందని విషాదం. కేరళ చరిత్రలో కనీ వినీ ఎరగని ప్రకృతి విలయం. కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు కొండ ప్రాంతమైన వయనాడ్ జిల్లాలో మహోత్పాతానికి కారణమయ్యాయి. అక్కడి మెప్పడి ప్రాంతంపైకి మృత్యువు కొండచరియల రూపంలో ముంచుకొచ్చింది. సోమవారం అర్ధరాత్రి దాటాక ఆ ప్రాంతమంతటా భారీ స్థాయిలో కొండచరియలు విరిగిపడ్డాయి. దాంతో వెల్లువెత్తిన బురద, ప్రవాహం ఊళ్లకు ఊళ్లనే ముంచెత్తాయి. గ్రామాలతో పాటు సహాయ శిబిరాలు కూడా బురద ప్రవాహంలో గల్లంతయ్యాయి. ఎటుచూసినా అంతులేని బురదే కప్పేసింది. దాంతో గాఢ నిద్రలో ఉన్న వందలాది మంది తప్పించుకునే

(మిగతా 2వ పేజీలో)



# మళ్లీ బీఆర్ఎస్ గూటికి..

**కేటీఆర్‌ను కలిసిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి**

**అసెంబ్లీలో బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ ఎమ్మెల్యేలతో భేటీ**

హైదరాబాద్: కాంగ్రెస్‌లో చేరి కనీసం నెల రోజులు తిరగకమునుపే గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తిరిగి సొంత పార్టీ బీఆర్ఎస్ గూటికి చేరుకున్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మంగళవారం కృష్ణమోహన్‌రెడ్డి లాబీలోని బీఆర్ఎస్ శాసనసభాపక్షం కార్యాలయానికి వచ్చారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో భేటీ అయిన కృష్ణమోహన్‌రెడ్డి తాను పార్టీలో కొనసాగాలనుకుంటున్న విషయాన్ని వెల్లడించారు. ఎమ్మెల్యేలు పద్మారావుగౌడ్, శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్, ప్రశాంత్‌రెడ్డి తదితరులు కృష్ణమోహన్‌రెడ్డి నిర్ణయాన్ని స్వాగతించారు. తాను త్వరలో పార్టీ అధినేత కేసీఆర్‌ను కలుస్తానని ఆయన వెల్లడించారు. జూలై 6న సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కృష్ణమోహన్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. ఇదిలాఉంటే ఈ ఏడాది ఏప్రిల్ మొదటి వారంలో కాంగ్రెస్‌లో చేరిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్‌రావు కూడా మంగళవారం బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయానికి వచ్చారు. ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డితో ఆయన కొద్దిసేపు ముచ్చటించారు. అయితే బీఆర్ఎస్‌లో తిరిగి చేరే అంశంపై ఆయన ఎలాంటి వ్యాఖ్యలు చేయకపోవడం గమనార్హం. 'బీఆర్ఎస్‌లో కొందరు అల్ప సంతోషులు ఉన్నారు. నా ఫొటో తీసి సోషల్ మీడియాలో పెట్టి పార్టీ మారతారని

(మిగతా 2వ పేజీలో)

# రోడ్డు ప్రమాద బాధితుడికి 10 లక్షల సాయం

**చంద్రబాబుకు బాధిత కుటుంబం కృతజ్ఞతలు..**

**తక్షణం స్పందించారని సీపీఎం మాజీ ఎమ్మెల్యే పుతుంబాక భారతి ప్రశంసలు**



అమరావతి, జూలై 30 : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తికి చికిత్స కోసం తక్షణ సాయంగా రూ.10 లక్షలను ముఖ్యమంత్రి చంద్రబాబు అందజేశారు. బాధిత కుటుంబంతోపాటు సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే, సీపీఎం నేత పుతుంభాక భారతి సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. గుంటూరు జిల్లా కొల్లూరు మండలం పెసర్లంక గ్రామానికి చెందిన కమ్మెల సాయి ఫణీంద్ర న్యాయవిద్యను పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నంలో ఉండగా ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఆయన తండ్రి కౌలు రైతు. చికిత్స చేయించే స్తోమత లేదని, ఆదుకోవాలంటూ పుతుంభాక భారతి ఇటీవల సీఎంకు వినతిపత్రం అందజేయగా, వారం తిరక్కుండానే సీఎంఆర్ఎఫ నుంచి రూ.10 లక్షలు విడుదల చేశారు. మంగళవారం అమరావతి సచివాలయంలో ఆ చెక్కును సీఎం ఆమెకు అందజేశారు. దీంతో భారతి సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం

(మిగతా 2వ పేజీలో)



# వలంటీర్లపై వ్యాఖ్యల కేసులో పవన్ కల్యాణ్‌కు ఊరట

- వలంటీర్లపై వ్యాఖ్యల కేసులో పవన్ కల్యాణ్‌కు ఊరట
- జగన్ సర్కారు పెట్టిన కేసులో తదుపరి చర్యలు నిలిపేసిన హైకోర్టు
- సుప్రీం తీర్పునకు విరుద్ధంగా కేసు.. గత ప్రభుత్వంలో ఇలాంటివెన్నో
- అన్నిటిపై కొత్త సర్కారు పునఃపరిశీలన.. నిర్ణయాన్ని నివేదిస్తాం: ఏజీ

అమరావతి, జూలై 30 : ఉపముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌కు హైకోర్టులో ఊరట లభించింది. వారాహి యాత్రలో గ్రామ-వార్డు సచివాలయ వలంటీర్లపై ఆయన అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపిస్తూ జగన్ ప్రభుత్వం గుంటూరు కోర్టులో దాఖలు చేసిన క్రిమినల్ కేసులో తదుపరి చర్యలన్నిటినీ న్యాయస్థానం నిలుపుదల చేసింది. ఫిర్యాదుదారు

(మిగతా 2వ పేజీలో)

# బురద వరద ముంచేసింది



అవకాశం కూడా లేక నిస్సహాయంగా శాశ్వత నిద్రలోకి జారుకున్నారు. బురద, మట్టి దిబ్బల కింద సమాధైపోయారు. కళ్లు తిప్పుకోనివ్వనంత అందంగా ఉండే మెప్పడి ప్రాంతమంతా క్షణాల వ్యవధిలో శవాల దిబ్బగా మారిపోయింది. ఇప్పటిదాకా 123 మృతదేహాలను వెలికితీశారు. వాటిలో చాలావరకు సమీపంలోని నదుల్లోకి కొట్టొకొచ్చినవే. ఏ శవాన్ని చూసినా కాళ్లు చేతులు తెగిపోయి కన్పించడం బీభత్స తీవ్రతను కళ్లకు కడుతోంది. ప్రమాద స్థలం పొడవునా నిండిపోయిన బురద ప్రవాహాన్ని, మట్టి దిబ్బలను తొలగిస్తే వందల్లో శవాలు బయట పడతాయని చెబుతున్నారు. మృతుల్లో స్థానికులతో పాటు ఉత్తరాది నుంచి పొట్ట చేత పట్టుకుని వచ్చిన వారు కూడా భారీ సంఖ్యలో ఉన్నారని భావిస్తున్నారు. సమీపంలోని టీ ఎస్టేట్లో పని చేస్తున్న 600 మంది వలస కూలీల జాడ తెలియడం లేదు. వారంతా విలయానికి బలై ఉంటారంటున్నారు.

### నడి రాత్రి ఘోర కలి...

మెప్పడి ప్రాంతంలో వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దాంతో కొండ ప్రాంతమంతా తడిసీ తడిసీ వదులుగా మారిపోయింది. అర్ధరాత్రి వేళ కొండచరియలు విరిగిపడ్డాయి. దాంతో వరద, బురద వెల్లువెత్తాయి. వాటి ప్రవాహ మార్గంలో ఉన్న ముండక్కై, చూరల్మల, అత్తమల, నూల్పుజ తదితర కుగ్రామాలు సమాధయ్యాయి. తొలుత సోమవారం అర్ధరాత్రి రెండు గంటల వేళ ముండక్కై ప్రాంతంలో కొండచరియలు విరిగిపడటంతో సహాయక సిబ్బంది హుటాహుటిన స్పందించారు. బాధితులను సమీపంలోని చూరల్మల స్కూలు వద్ద సహాయక శిబిరాలకు తరలించారు. అనంతరం తెల్లవారుజామున నాలుగింటికి ఆ ప్రాంతమంతటా మళ్లీ భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. దాంతో శిబిరాలతో పాటు పరిసర గ్రామాల్లోని ఇళ్లు, దుకాణాలన్నీ బురదలో కొట్టుకుపోయాయి. రోడ్లు, బ్రిడ్జిల వంటివన్నీ నామరూపాల్లేకుండా పోయాయి. దాంతో ఆ ప్రాంతాలకు బాహ్యప్రపంచంతో సంబంధాలు పూర్తిగా తెగిపోవడంతో సహాయక బృందాలు అక్కడ కాలు పెట్టలేకపోతున్నాయి. అయితే బురదలో చిక్కుబడి ప్రాణాలతో ఉన్న పలువురిని సైన్యం, నేవీ సంయుక్త ఆపరేషన్ చేపట్టి హెలికాప్టర్ల ద్వారా కాపాడాయి. మెప్పడి ఆరోగ్య కేంద్రంలో స్థలాభవం కారణంగా మృతదేహాలను నేలపైనే వరుసగా పేరుస్తున్నారు. ఉత్పాతం నుంచి ప్రాణాలతో బయటపడ్డ వారంతా తలలు బాదుకుంటూ, హృదయ విదారకంగా రోదిస్తూ తమవారి శవాల కోసం వెదుక్కుంటున్నారు! నిర్వాసితులుగా మారిన వేలాదిమందిని సహాయక శిబిరాలకు తరలిస్తున్నారు.

### రంగంలోకి సైన్యం

కేరళ ప్రభుత్వ యంత్రాంగంతో పాటు సైన్యం, జాతీయ విపత్తు దళం హుటాహుటిన రంగంలోకి దిగాయి. బురద, మట్టి దిబ్బల కింద ప్రాణాలతో ఉన్నవారిని కాపాడేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. వారి ఆనవాలు పట్టేందుకు డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దించారు.

### మోదీ దిగ్భ్రాంతి

ఈ ఘోర విపత్తుపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వెలిబుచ్చారు. సీఎం పినరయి విజయన్‌తో ఫోన్లో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. సహాయక చర్యలు తదితరాల్లో కేరళకు అన్నివిధాలా దన్నుగా నిలుస్తామని ప్రకటించారు. ఆయన బుధవారం కేరళ వెళ్లనున్నారు. మరోవైపు, మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడ్డ వారికి రూ.50 వేల చొప్పున కేంద్రం పరిహారం ప్రకటించింది.

### ప్రాణం దక్కించుకున్న వృద్ధుడు

వయనాడ్ విలయంలో వెల్లువెత్తిన బురద ప్రవాహంలో చిక్కిన ఓ వృద్ధుడు గంటల కొద్దీ ఒక పెద్ద బండరాయిని ఆధారంగా పట్టుకుని ప్రాణాలు నిలబెట్టుకున్నాడు. స్థానికులు అతని ఆర్తనాదాలు విని కూడా వరద ప్రవాహ తీవ్రత కారణంగా ఏమీ చేయలేకపోయారు. దాంతో వృద్ధుడు జోరు వానలో, వరద ప్రవాహం నడుమ గంటల పాటు బండరాయి చాటునే బిక్కుబిక్కుమంటూ గడిపాడు. చివరికి సహాయక బృందాలు చాలాసేపు శ్రమించి ఆయన్ను కాపాడాయి. ఆ వీడియో వైరల్‌గా మారింది.

### త్రుటిలో బయటపడ్డాం...

కళ్లముందే సర్వస్వాన్నీ ముంచెత్తిన వరద, బురద బీభత్సం నుంచి పలువురు త్రుటిలో తప్పించుకున్నారు. ఆ భయానక అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ వణికిపోయారు. ఓ వృద్ధ జంట తమ ఇంటి చుట్టూ బురద నీటి ప్రవాహం నెమ్మదిగా పెరుగుతుండటంతో వణికించే చలిని, జోరు వానను కూడా లెక్కచేయకుండా రాత్రి 11 గంటల వేళ కొండపై భాగానికి వెళ్లిపోయింది. కాసేపటికే వాళ్ల ఇల్లు నామరూపాల్లేకుండా పోయింది.

"పొరుగింటాయనను రమ్మని బతిమాలాం. రాకుండా ప్రాణాలు పోగొట్టుకున్నాడు" అంటూ వాళ్లు వాపోయారు. "మా బంధువులైన దంపతులు పసిపాపను చంకనేసుకుని ప్రాణాల కోసం పరుగులు తీస్తూ నాతో ఫోన్లో మాట్లాడారు. వరద ప్రవాహం, బురద తమను ముంచెత్తుతున్నాయని చెప్పారు. కాసేపటికే ఫోన్ మూగబోయింది. వాళ్ల జాడా తెలియడం లేదు" అంటూ ఒక మహిళ రోదించింది. వయనాడ్‌కు రెడ్ అలర్ట్: న వయనాడ్‌తో పాటు కేరళలోని ఉత్తరాది జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. రెండు రోజులు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

### ఫోన్లలో ఆర్తనాదాలు

బురద ప్రవాహంలో చిక్కుబడ్డ చాలామంది కాపాడాలంటూ అధికారులకు ఫోన్లు చేశారు. ప్రాణ భయంతో ఫోన్లోనే ఏడ్చేసిన తీరు అందరినీ కంటతడి పెట్టించింది. చానళ్లలో ప్రసారమవుతున్న ఆ సంభాషణలు, గ్రామాలన్నీ బురద కింద కప్పబడిపోయిన్న దృశ్యాలు అందరినీ కలచివేస్తున్నాయి. ఇది మాటలకందని విషాదమని సీఎం విజయన్ అన్నారు. "భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటంతో మొత్తం ప్రాంతమంతా పెను విధ్వంసానికి లోనైంది. మృతుల్లో మహిళలు, చిన్నారులున్నారు. పలు శవాలు చెలియార్ నదిలో పొరుగున మలప్పురం జిల్లాలోకి కొట్టుకొచ్చాయి.

### నదే రెండుగా చీలింది

విరిగిపడ్డ కొండచరియల ధాటికి స్థానిక ఇరువలింజిపుజ నది ఏకంగా రెండుగా చీలిపోయింది! అక్కడి వెల్లరిమల ప్రభుత్వ పాఠశాల పూర్తిగా సమాధైపోయిందని సీఎం విజయన్ చెప్పారు.

# మళ్లీ బీఆర్ఎస్ గూటికి..

ప్రచారం చేస్తున్నారు. అనేక మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంత్రుల చాంబర్లలోకి వెళ్లి కలుస్తున్నారు. వారంతా పార్టీ మారేవారేనా?' అని వెంకటరావు మీడియాతో అన్నారు. తాను టీ తాగేందుకు బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయానికి వచ్చినట్లు స్పష్టం చేశారు. అయితే, బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ఇద్దరు ఎమ్మెల్యేలు ఒకే రోజు పార్టీ శాసనసభాపక్షం కార్యాలయానికి రావడంతో ఒక్కసారి గా రాజకీయ ఊహాగానాలు జోరందుకున్నాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన మరికొందరు ఎమ్మెల్యేలు కూడా కృష్ణమోహన్‌రెడ్డి బాటలో తిరిగి సొంత గూటికి చేరుకుంటారని సమాచారం. బీఆర్ఎస్ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు వేర్వేరు సందర్భాల్లో కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్‌ను వీడిన ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కుమార్ (జగిత్యాల), గూడెం మహిపాల్‌రెడ్డి (పటాన్‌చెరు), కాలే యాదయ్య (చేవెళ్ల) తిరిగి అదే పార్టీలో చేరతారని సమాచారం. అయితే తాను కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని కాలే యాదయ్య ఒక ప్రకటన విడుదల చేశారు.

### ఒక్కొక్కరిదీ ఒక్కో పరిస్థితి

పార్టీ వీడిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ ఓ వైపు బీఆర్ఎస్ హైకోర్టులో న్యాయ పోరాటం చేస్తోంది. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు అనర్హత వేటు కోసం దాఖలైన కేసులో మంగళవారం హైకోర్టులో వాదనలు జరిగాయి. తదుపరి విచారణ ఆగస్టు 1కి వాయిదా పడగా, సుప్రీంకోర్టు గతంలో వెలువరించిన తీర్పు మేరకు తమపై అనర్హత వేటు పడుతుందనే ఆందోళనలో బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన పలువురు ఎమ్మెల్యేలున్నారు.

# రోడ్డు ప్రమాద బాధితుడికి 10 లక్షల సాయం

సచివాలయం వద్ద ఆమె మీడియాతో మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం చాలా ఆర్థిక ఒడుదొడుకులను ఎదుర్కొంటున్నప్పటికీ అడిగిన వెంటనే సీఎం రూ.10 లక్షల సాయాన్ని అందజేసి బాధితుడికి పునర్జన్మ ఇచ్చారని కొనియాడారు. కాగా, రోడ్డు ప్రమాదంతో తన బిడ్డ కోమాలోకి వెళ్లాడని, 9 రోజులు స్పృహలోనే లేడని ఫణీంద్ర తండ్రి వెంకటేశ్వరరావు చెప్పారు. సాయం అందజేసినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. రాజధాని నిర్మాణం కోసం తుమ్మల మధుస్మిత అనే మహిళ రూ.4 లక్షలు విరాళంగా ఇచ్చారు. అమెరికాలోని న్యూజెర్సీలో పని చేస్తున్న మధుస్మిత మంగళవారం అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి చెక్ అందజేశారు. ఆమెను చంద్రబాబు అభినందించారు. రాజధాని నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.

## వలంటీర్లపై వ్యాఖ్యల కేసులో

# పవన్ కల్యాణ్‌కు ఊరట



ఎంఎస్ సిరాజుద్దీన్‌కు నోటీసులు జారీ చేసింది. విచారణను 4వారాలకు వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కె కృపాసాగర్ మంగళవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. వలంటీర్లపై తాను అనుచిత వ్యాఖ్యలు చేశానని, ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించాననే ఆరోపణలతో అప్పటి వైసీపీ ప్రభుత్వం గుంటూరు కోర్టులోని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ద్వారా తనపై నమోదు చేయించిన ప్రైవేటు క్రిమినల్ కేసును కొట్టివేయాలని కోరుతూ పవన్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యం మంగళవారం విచారణకు రాగా.. ఆయన తరఫున సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు. రాజకీయ కక్షతోనే పవన్‌పై అప్పటి ప్రభుత్వం తప్పుడు కేసు నమోదు చేసిందని తెలిపారు. సీఆర్‌పీసీ సెక్షన్ 199(2) కింద కేసు నమోదు సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధమని, గుంటూరు కోర్టులో విచారణను నిలుపుదల చేయాలని అభ్యర్థించారు. అడ్వకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ స్పందిస్తూ.. పవన్‌పై క్రిమినల్ కేసు నమోదు.. కేకే మిశ్రా కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిబంధనలకు విరుద్ధంగా నమోదు చేసిన కేసులు అనేకం ఉన్నాయని.. వీటన్నిటినీ పునఃపరిశీలించి, ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుందని.. సదరు నిర్ణయాన్ని కోర్టు ముందు ఉంచుతామని.. విచారణను వాయిదా వేయాలని కోరారు. వివరాలు పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి.. గుంటూరు కోర్టులో విచారణకు సంబంధించి తదుపరి చర్యలన్నింటినీ నిలుపుదల చేశారు.

# మా జన్మ ధన్యమైంది

రుణమాఫీ చేస్తున్నాం..'అని ముఖ్యమంత్రి చెప్పారు.

### తొలి విడత తర్వాత రెండు వారాలు కాకుండానే..


'రైతులకు రుణమాఫీ చేస్తామంటే ఎలా చేస్తారని కొందరు శాపనార్థాలు పెట్టారు. కానీ మా చిత్తశుద్ధి, పరిపాలన దక్షతతో చేసి చూపించాం. కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని శంకించలేరు.. ప్రణాళికలను ప్రశ్నించలేరు. తొలి విడత రైతు రుణమాఫీ చేసిన తర్వాత రెండు వారాలు కూడా కాకముందే రెండో విడత రుణమాఫీ చేస్తున్నాం. ఈ ఏడాది జూలై, ఆగస్టు నెలలు చరిత్రలో లిఖింపదగినవి. గత ప్రభుత్వం రూ.7 వేల కోట్లు మాఫీ చేయకుండా చేతులెత్తేసింది. వారు పాలించిన 120 నెలల కాలంలో రుణమాఫీ కోసం రూ.25 వేల కోట్లు కూడా చెల్లించలేకపోయింది. మేం మాత్రం అధికారంలోకి వచ్చిన 8 నెలల కాలంలోనే ఏకకాలంలో రుణమాఫీ చేసి, 12 రోజుల వ్యవధిలోనే రెండుసార్లు నిధులు విడుదల చేశాం.

### రైతుల కోసమే ఈ రికార్డు

75 ఏళ్ల భారత స్వాతంత్ర్య చరిత్రలో ఏ రాష్ట్రం కూడా రూ.31 వేల కోట్ల రుణమాఫీ చేయలేదు. ఇలా చేయడం ఓ రికార్డు. ఈ రికార్డు తెలంగాణ ప్రజల కోసమే. సాధారణంగా ఎన్నికలున్నప్పుడు ఓట్లడిగే సమయంలో రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీలు ఇలాంటివి చేస్తుంటాయి. మేము మాత్రం రైతు ప్రయోజనాలే ధ్యేయంగా ఓట్లు లేనప్పుడు కూడా రుణమాఫీ చేసి రైతులకు అండగా నిలబడతామనే విశ్వాసాన్ని కలిగించాం..'అని రేవంత్ చెప్పారు.

### మా నిబద్ధతను భట్టి అన్న నిరూపించారు

'బీఆర్ఎస్ ప్రభుత్వం ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని రూ.7 లక్షల కోట్ల అప్పుల్లో ముంచి వెళ్లిపోతే.. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆర్థిక మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన 8 నెలల్లోనే రూ.43 వేల కోట్లు పాత అప్పులు, వడ్డీలకు కట్టారు. సామాజిక పింఛన్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ప్రతి నెలా ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు, ఆరోగ్యశ్రీ, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లకు అనుమతి, అంగన్‌వాడీల నుంచి ఆశా వర్కర్ల వరకు వేతనాలు.. ఇలా ఏ కార్యక్రమం ఆగకుండానే రైతు రుణమాఫీకి భట్టి అన్న నిధులు సమకూర్చారు. మా నిబద్ధతను నిరూపించారు. ఇందుకు ఆర్థిక శాఖ అధికారులు




సహకరించారు..'అంటూ సీఎం అభినందించారు.

### సంకల్ప బలమే కారణం: డిప్యూటీ సీఎం భట్టి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ రైతు రుణమాఫీ కోసం రాష్ట్రంలోని 16.29 లక్షల రైతు కుటుంబాలకు చెందిన 17.91 లక్షల ఖాతాల్లో రూ.12,208 కోట్లు జమ చేశామని తెలిపారు. 'రుణమాఫీ ఎప్పుడో చేస్తారులే అన్న ఊహలు పటాపంచలు చేశాం. ఇందుకు సంకల్ప బలమే కారణం. ప్రతి క్షణం ప్రజలకు మేలు చేసేందుకే మేం తపిస్తున్నాం. అందుకే ఒక్కరోజు కూడా అలస్యం కాకూడదనే ఉద్దేశంతోనే ఈనెల 15న రుణమాఫీ మార్గదర్శకాలు విడుదల చేసి, 18న మొదటి విడత నిధులిచ్చాం. మళ్లీ రెండు వారాలు పూర్తి కాకుండానే ఇప్పుడు రెండోవిడత నిధులు విడుదల చేశాం. రూ.2 లక్షల లోపు రుణమాఫీ ఆగస్టు నెలలో పూర్తి చేస్తాం. రైతులకిది పండుగ రోజు. బ్యాంకుల్లో ఉన్న అప్పుల భారం దిగిపోతుంటే వారు సంతోషంగా ఉన్నారు..'అని చెప్పారు.

# బీఆర్ఎస్‌కు నేను చాలు..

**కృష్ణమోహన్‌రెడ్డి ఎక్కడికీ వెళ్లడు**

**కేటీఆర్ కూడా నా వద్దకు వచ్చి మాట్లాడారు.. ఆయన కాంగ్రెస్‌లో చేరినట్టా?**

**కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదంటే రాజకీయాలు వదులుకున్నట్లే...**

**ఇష్టాగోష్టిలో మంత్రి కోమటిరెడ్డి**



హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి విదేశాలకు వెళ్తే చూసుకోవడానికి తానున్నానని, బీఆర్ఎస్‌కు తాను చాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులు ముగ్గురూ కలిసి రేవంత్‌రెడ్డిని ఓడించలేకపోయారని, ఆయనకు వాళ్లు ఎలా సరిపోతారని ప్రశ్నించారు. గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి ఎక్కడకూ వెళ్లడని, చాంబర్‌కు వెళ్లినంత మాత్రాన పార్టీలో చేరినట్టా అని అన్నారు. మంగళవారం అసెంబ్లీ లాబీల్లో కోమటిరెడ్డి విలేకరులతో చిట్‌చాట్ మాట్లాడారు. కేటీఆర్ కూడా తన చైర్ దగ్గరకు వచ్చి మాట్లాడారని, అంతమాత్రాన ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు అవుతుందా అని చెప్పారు. 'కేసీఆర్ సభకు ఎందుకు రావడంలేదు. సభలో ముఖ్యమంత్రి ఎలాగో ప్రతిపక్షనేత కూడా అలాగే.. కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదంటే రాజకీయాలు వదులుకున్నట్లే. ఆయన వైఖరి చూస్తోంటే త్వరలోనే బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసేలా కనిపిస్తోంది'అని కోమటిరెడ్డి అన్నారు. అసెంబ్లీలో తాను చెప్పిన మాటలను జగదీశ్‌రెడ్డి అంగీకరించారన్నారు. త్వరలోనే ప్రధాని నరేంద్ర మోదీని కలిసి రాష్ట్ర రహదారుల కోసం నిధులు అడుగుతానని చెప్పిన కోమటిరెడ్డి.. బీఆర్ఎస్ ఎత్తేసిన అన్ని వ్యవసాయ పనిముట్లకు సబ్సిడీ ఇస్తామని చెప్పారు. ఉప్పల్–నారపల్లి ఫ్లైఓవర్‌కు త్వరలోనే రీటెండర్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు.



# కదం తొక్కిన ఆశ వర్కర్లు

## వేతనాలు రూ.18 వేలు చెల్లించాలని డిమాండ్

## కోఠి మహిళా కళాశాల రోడ్డును దిగ్బంధించి ధర్నా

సుల్తాన్‌బజార్ (హైదరాబాద్): వైద్య ఆరోగ్యశాఖలో ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ మంగళవారం ఆశ వర్కర్లు చేపట్టిన ఆందోళన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. వేలాది మంది ఒక్కసారిగా కోఠి మహిళా కళాశాల చౌరస్తాలో బైఠాయించడంతో రోడ్లన్నీ ట్రాఫిక్‌తో స్తంభించిపోయాయి. తమ సమస్యలు పరిష్కరించాలంటూ వారు పెద్దపెట్టున నినాదాలు చేశారు. దాదాపు ఆరు గంటలపాటు జరిగిన ఈ ఆందోళనలో పోలీసులకు, ఆశ వర్కర్లకు తీవ్ర వాగ్వివాదం, తోపులాటలు జరిగాయి. ఆశ వర్కర్లు గేట్లు ఎక్కి డీఎంహెచ్ఎస్ క్యాంపస్‌లోకి దూసుకుపోవడంతో తీవ్ర తోపులాట జరిగింది. క్యాంపస్‌లోకి దూసుకుపోయిన వారు కార్యాలయాన్ని ముట్టడించి బైఠాయించారు. అక్కడ కూడా నినాదాల హోరు కొనసాగింది. దీంతో కమిషనర్ బయటకు వచ్చి ఆశ వర్కర్ల నాయకురాలితో చర్చలు జరిపారు. వారి సమస్యలన్నీ తమ దృష్టిలో ఉన్నాయని, అన్ని సమస్యలను విడతల వారీగా పరిష్కరిస్తామని కమిషనర్ హామీ ఇవ్వడంతో ఆశాలు తమ ఆందోళన విరమించుకున్నారు. దీంతో పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి మాట్లాడుతూ, ఆశ వర్కర్లకు 15 రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలు, ఫిబ్రవరి 9న ఆరోగ్యశాఖ కమిషనర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ తదితర సమస్యలు పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు.



## మగ్దుం నగర్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కొలుకుల జైహింద్

కూకట్ పల్లి ప్రతినిధి, జనసముద్రం జూలై 31జగద్గిరిగుట్ట డివిజన్ మగ్ధుమ్ నగర్ లో శ్రీ ఎల్లమ్మ పోచమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా భక్తులు అమ్మవారికి సమర్పించిన ఓడి బియ్యాన్ని మంగళవారం మగ్ధుమ్ నగర్ లోని( బొడ్రాయి. కమిటీ ) ఆధ్వర్యంలోఅన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా. కొలుకుల.జై హిందు. మాట్లాడుతూ బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి సమర్పించిన ఒడి బియ్యాన్ని భక్తులకు స్థానిక ప్రజలకు ప్రసాదంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో బస్తీ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో. సత్యనారాయణ. నరేందర్. విట్టల్ గౌడ్. లక్ష్మణ్. రాజేష్. వినోద్. .విగ్నేష్. శ్రీను. మహమూద్. బాబురావు. గుల్టన్. శంకర్.జయపాల్ రెడ్డి. బోడ రాజు. విట్టల్ మైలారం రాజు. ముదిరాజ్. నర్సింహారెడ్డి. విట్టల్. మనోజ్. ప్రభు. కమిటీ సభ్యులు పాల్గొన్నారు



## 124 డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రధాన రహదారిలో ఓపెన్ నాలా పై ఉన్న మ్యాన్ హెూల్ కవర్ పగిలిపోయి పోవడంతో

కూకట్ పల్లి ప్రతినిధి, జనసముద్రం జులై 31ఉన్న ఓపెన్ నాలా పై ఉన్న మ్యాన్ హెూల్ కవర్ పగిలిపోయి ప్రమాదకరంగా ఉందని స్థానిక వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ సమస్యను స్వయంగా పరిశీలించి వెంటనే నాలా లోని షిల్టు ను తొలగించి నూతన కవర్ ఏర్పాటుచేయాలని జి.ఎచ్.ఎం.సి సిబ్బందిని ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, ఫారూఖ్, ఖలీమ్, మహేష్, బషీర్, రవీందర్, రవి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, సూపర్వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

## 121 డివిజన్ జనరల్ సెక్రెటరీ. ఉదయ్ రావు మునగాల. గా బాధ్యతలు చేపట్టడం



కూకట్ పల్లి ప్రతినిధి, జన సముద్రం జూలై 31 శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ మరియు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు 121 డివిజన్ జనరల్ సెక్రెటరీ గా బాధ్యతలు చేపట్టడం జరిగింది వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా . కాంగ్రెస్ పార్టీ చేపట్టిన టువంటి ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని దీనికి సహకరించినటువంటి 121 డివిజన్ సీనియర్ నాయ కులకు మరియు డివిజన్ కార్యవర్గ సభ్యులకు పేరుపేరునా ధన్య వాదాలు తెలియజేస్తున్నాను.




## అంబుజా సిమెంట్ వారి ఆధ్వర్యంలో సిల్వర్ డిస్ట్రిబ్యూషన్

//జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్ //జమ్మికుంట//

అంబుజా సిమెంట్ వారి ఆధ్వర్యంలో సిల్వర్ స్కీమ్ లో బాగంగా అభిమాన్ కాంట్రాక్టర్లకు జమ్మికుంట డీలర్ జడల శివకుమార్ కో కౌంటర్ నందు సిల్వర్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది.ఇందులో టెక్నికల్ ఇంజనీర్ వెంకట నరసింహ, అశోక్ కుమార్ మరియు డీలర్ జడల శివకుమార్ మరియు అంబుజా అభిమాన్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. సిల్వర్ పొందినందుకు కాంట్రాక్టర్లు చాలా సంతోషంగా ఉన్నారు. అంబుజా సిమెంట్ ను వాడుతున్నందుకు కాంట్రాక్టర్లు సంతోషాన్ని తెలియపరిచారు.అంబుజా సిమెంట్ వాడుటకు కాంట్రాక్టర్లు మరింత ఆసక్తి చూపిస్తున్నారు అని వారు అన్నారు

# దేశ చరిత్రలో నిలిచిపోయే ఘట్టం

### -రుణమాఫీ చేసిన ప్రభుత్వంలో మంత్రిగా ఉండడం అదృష్టం

### -మరపురాని ఘట్టమన్న పొన్నం



జన సముద్రం న్యూస్ కోహెడ జూలై 30: (కోహెడ ప్రసాదరావు)కాంగ్రెస్ పార్టీ రైతులకు ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం మేరకు అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే రుణమాఫీ పథకం అమలు చేయడం పట్ల రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆనందం వ్యక్తం చేశారు. మంగళవారం రెండవ విడత రుణమాఫీ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ రైతులకు రుణమాఫీ చేస్తుందని అన్నారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసే రైతులకు బాసటగా నిలవడం దోషకరమని ఇలాంటి నిర్ణయం తీసుకున్న రాష్ట్ర క్యాబినెట్ల తాను ఉండటం జీవితంలో మరపురాని కట్టమని ఒక అదృష్టంగా భావిస్తున్నని తెలిపారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకే సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తో పాటు సహచర మంత్రులు తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన అన్నారు. రైతు రుణమాఫీ రెండో విడత మాఫీలో భాగంగా లక్షన్నర రూపాయల లోపు రుణం ఉన్నవారికి రుణమాఫీ వివరాలను విడుదల చేసింది. సిద్దిపేట జిల్లాలో 27 వేల ఎనిమిది వందల డెబ్బై ఐదు రైతులకు 277 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగింది. అలాగే జిల్లాల వారీగా లబ్ది పొందిన వివరాలు ఇలా ఉన్నాయి.నల్లగొండ జిల్లాలో 51వేల 515 రైతుల ఖాతాల్లో 514 కోట్లు జమ చేసింది.నాగర్ కర్నూల్ జిల్లాలో 32వేల 406 రైతుల ఖాతాల్లో 312 కోట్లు, సంగారెడ్డి జిల్లాలో 27వేల 249 రైతులకు 286 కోట్లు విడుదల చేసింది.సూర్యాపేట జిల్లాలో 26వేల 437రైతులకు 250 కోట్లు కేటాయించింది. ఖమ్మం జిల్లాలో 33వేల 942 రైతులకు 262 కోట్లు, రంగారెడ్డి జిల్లాలో 24వేల ఏడుమంది రైతులకు 229 కోట్లు, మెదక్ జిల్లాలో 22వేల 850మంది రైతులకు 216 కోట్లు విడుదల చేసింది.ఇక వికారాబాద్ జిల్లాలో 23వేల 912మంది రైతులకు 240 కోట్లు రిలీజ్ చేసింది. మహబూబ్‌నగర్ జిల్లాలో 22వేల 253మంది రైతులకు 219 కోట్లు,నిజామాబాద్ జిల్లాలో 23వేల 769మంది రైతులకు 219 కోట్లు, కరీంనగర్ జిల్లాలో 21వేల 785మంది రైతులకు 207 కోట్లు,కామారెడ్డి జిల్లాలో 24వేల 816మంది రైతులకు 211 కోట్లు, నిర్మల్ జిల్లాలో 18వేల 728మంది రైతులకు 196 కోట్లు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 18వేల 127మంది రైతులకు 177 కోట్లు విడుదల చేశారు. జగిత్యాల జిల్లాలో 17వేల 903మంది రైతులకు 169 కోట్లను రుణమాఫీ కింద ప్రభుత్వం నిధులను విడుదల చేసింది.

# బీసీ డిక్లరేషన్ ను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### కరీంనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నెట్టు శ్రీశైలం.



జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్ జూలై 30:రాష్ట్ర జనాభాలో 50 శాతం పైగా ఉన్న బీసీ వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని, ఇటీవల ప్రకటించిన బడ్జెట్ లో బీసీలకు కేవలం 9,200 కోట్లు కేటాయించి తీవ్ర అన్యాయం చేసిందని , బీసీలకు ఇచ్చిన హామీలు, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ ఘోరంగా విఫలమైందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నెట్టు శ్రీశైలం అన్నారు. బీసీల సమస్యలు పరిష్కరించాలని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు చేయాలని, బడ్జెట్లో బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తీవ్ర అన్యాయం మోసాన్ని నిరసిస్తూ బిజెపి ఓబీసీ మోర్చా కరీంనగర్ జిల్లా శాఖ మంగళవారం రోజున కరీంనగర్ లోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో మ్యానిపేస్ట్ లో బీసీ కులగణన చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి విద్యా ఉద్యోగ రంగాలలో 20 శాతం నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చి నేడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లు పెంచకుండానే వెళ్లామని చూస్తుందని , బీసీ సమాజం అంతా ఈ విషయాన్ని గ్రహించి కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లాలో బీసీ డిక్లరేషన్ ను పూర్తిగా అటకెక్కిచ్చిందన్నారు. బీసీల సమస్యల పట్ల, కామారెడ్డి డిక్లరేషన్ పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. బిజెపి ఆధ్వర్యంలో బీసీల సమస్యల పరిష్కరించాలని గత కొన్ని రోజులుగా కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వానికి చీమకు ట్టినట్లు గా లేదన్నారు. ప్రధానంగా కాంగ్రెస్ ప్రకటించిన బీసీ డిక్లరేషన్ కు 50వేల కోట్లు అవసరమైతే రూ.9,200కోట్లు మాత్రమే కేటాయించి, రాష్ట్ర జనాభాలో 50% ఉన్న బీసీ వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలు, డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని, హామీలు డిక్లరేషన్ కు అవసరమైన 50 వేల కోట్ల నిధులు కేటాయించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్నతాధికారులకు వినతిపత్రం సమర్పించారు.



## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



ఎల్కతుర్తి జులై 30 జన సముద్రం న్యూస్ హన్మకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎల్కతుర్తీ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు గొడిశాల యాదగిరి గౌడ్ తల్లీ మృతి చెందిన సందర్భంగా పొన్నం అనూప్ నివాళ్ళు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మనో దైర్యం గా ఆ భగవంతుడి నీ కోరుకుంటూ పూల మాలలు సమర్పించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సుకిన సంతాజి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పాక రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శనిగరపు వెంకటేష్, డాక్టర్ రమేష్, అంబాల స్వామి,మండల యూత్ అధ్యక్షులు హింగ శ్రీకాంత్, గ్రామ యూత్ అధ్యక్షులు అంబాల యువరాజ్, లక్ష్మీనారాయణ, సదానందం, శ్రీకాంత్, జగన్, నవీన్, ప్రదీప్, సురేష్, బిక్షపతి, కిషన్, సాహు తల్లిదరులు పాల్గొన్నారు



## హస్నాబాద్ లో 93 కోట్ల 89 లక్షల రుణమాఫీ

### -రెండో విడతలో తొమ్మిది వేల రైతులకు లబ్ది

జన సముద్రం న్యూస్, కోహెడ, జూలై 30: ( కోహెడ ప్రసాదరావు)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ పథకంలో భాగంగా రెండవ విడత లో హుస్నాబాద్ నియోజకవర్గంలో 93 కోట్ల 89 లక్షల రూపాయలు రుణమాఫీ జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేస్తామన్న ఎన్నికల వాగ్దానం క్రమ క్రమ నిలబెట్టుకుంది. మొదటి విడతలో లక్ష రూపాయల లోపు రుణమాఫీ జరగగా రాష్ట్రంలోని అత్యధికంగా లబ్ధి పొందిన రెండవ నియోజకవర్గముగా హుస్నాబాద్ గుర్తింపు పొందినది. ప్రస్తుతం మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ పథకం రెండవ విడతలో ఈ నియోజకవర్గం పరిధిలోని వివిధ గ్రామాల లోని 7997 కుటుంబాలలో 9211 రైతులు లబ్ధి పొందారు. 1,50,000 వరకు రుణం ఉన్న రైతులకు మొత్తం కలిపి 93 కోట్ల 89 లక్షల ఆర్థిక సహాయం ఈ ఒక్క నియోజకవర్గంలోనే అందడం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వం అందించిన రైతు రుణమాఫీ పట్ల రైతుల్లో ఆనందం వెల్లివెరుస్తుంది. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



## ఎమ్మెల్యే నిధుల నుండి వీధిలైట్లు మంజూరు చేయించిన భూక్య ప్రవీణ్

జనసముద్రం న్యూస్ జులై 30 మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గ్రామంలో స వీధిలైట్లు మంజూరు చేయించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఎమ్మెల్యే ప్రత్యేక నిధుల నుండి వీధిలైట్లు మంజూరు చేయించారు ఉమ్మడి గ్రామపం చాయతీ లో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కోరం కనకయ్య ఎమ్మెల్యే నిధుల నుంచి 3 స్ట్రీట్ లైట్లు మంజూరు కావడం జరిగింది 1 కొమరం భీం ఎస్టి కాలనీ గంగమ్మ తల్లి గుడి వద్ద స్ట్రీట్ లైట్ వేయడం జరిగింది 2 రామాలయం సెంటర్లో 3 సింగారం ఎస్సీ కాలనీ 2 వేయడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు చేశారు ఈ కార్యక్రమంలో కడియాల వెంకటరామయ్య ఈసం రామ్మూర్తి బొమ్మ కంటి రాంబాబు బోడ సాయి కృష్ణ చల్ల పుల్లయ్య పుల్లూరి బాలరాజు రామయ్య సంతోష్ భూక్యా పులసమ్ రమేష్ రాజు పసుపు లేటి సతీష్ మెస్సు రామయ్య వాసం రాములు దారం సాంబశివరావు మి స్ రాజేషు చాట్ల వెంకన్న మేస్సు నరేష్ తేజ వత్ శ్రావణ్ చాట్ల పాపారావు కాలనీ వాసులు పాల్గొన్నారు



## శంకర్ కొండ తాండలో ఘనంగా సిత్ల పండుగ

జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్: గిరిజనులు ప్రతి ఏటా పెద్దపుశాల కార్తిలో నిర్వహించుకునే సీత్లాభవాని పండుగను అమనగల్లు మండలంలోని శంకర్ కొండ తండా గ్రామపంచాయతీ లో తాండ నాయక్ శ్రీను. కార్బరి పత్య నాయక్.కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మండ్లి. రాములు ఆధ్వర్యంలో గిరిజనులు భక్తి శ్రద్ధలతో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రజలు, ఆరోగ్యంగా ఉండాలని, పాడి పంటలు సంవృద్ధిగా పండాలని, వర్షాలు కురవాలని గిరిజన మహిళలు, యువతులు సీత్ల భవానీకి దూప దీప నైవేద్యాలు సమర్పించారు. 7 గురు తల్లులను మొక్కారు.కార్యక్రమంలో జాను. నరేష్.పత్య. సికిందర్. శ్రీను.సందీప్.లచ్చు. బాలు.అంజ్యా.విజయ్ రాథోడ్. పర్వాతాలు. ఆంజనేయులు. తాండ నాయకులు. యూవకులు. మహిళలు. తదితరులు పాల్గొన్నారు

## ఐటి అప్లికేషన్ పై బాలానగర్ డీసీపీ కె. సురేష్ కుమార్



కూకట్ పల్లి ప్రతినిధి, జనసముద్రం జూలై 30

బాలానగర్ జోన్ లోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధి లోని ఇన్స్పెక్టర్ లు, ఎస్ ఐ లు, టెక్నికల్ సిబ్బంది, స్టేషన్ రైటర్ లకు ఐటీ ఎక్స్పర్ట్స్ ద్వారా టెక్నికల్ నాలెడ్జ్ మెరుగు పరచడానికి ప్రత్యేక చొరవ తీసుకొని ట్రైనింగ్ ను నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా డీసీపీ మాట్లాడు తూపోలీస్ సిబ్బంది అందరికి మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కరికి టెక్నికల్ అవగాహన ఎంతో అవసరం. దానిని దృష్టిలో పెట్టుకొని మంగళవారం రోజు మా జోన్ లో గల అధికారులకు లేటెస్ట్ టెక్నాలజీ లపై ట్రైనింగ్ ను ఏర్పాటు చేసి అందరికి శిక్షణ ను ఇవ్వడం జరిగింది. కేసు దర్యాప్తుని వేగవంతం చేసి నేరస్తులను త్వరగా పట్టుకోవడానికి మరియు నేరస్తులకు శిక్ష పడడానికి కలెక్ట్ చేయవలసిన ఎవిడెన్స్ పై ఈ శిక్షణ ద్వారా నేర్పించడం జరిగింది. డీసీపీ గారు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ ట్రైనింగ్ ను ఏర్పాటు చేసినందుకు ట్రైనింగ్ లో పాల్గొన్న సిబ్బంది డీసీపీ కి, సీపీ కి కృతజ్ఞతలు తెలియజేసారు.



## దేవుడు కలలో కనిపించాడని జుట్టు పెంచిన వ్యక్తి

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మండలం దేశముఖి గ్రామానికి చెందిన గుండోజు లక్ష్మణాచారి(72) 13 అడుగుల పొడవైన జుట్టుతో అందరినీ ఆకర్షిస్తున్నాడు. లక్ష్మణాచారికి తన 18 వ ఏట వీరభద్ర స్వామి కలలో కనిపించాడట,దీంతో జుట్టు కత్తిరించుకోకుండా దేవుడికి అర్పించినట్లు లక్ష్మణాచారి తెలిపారు.



## వర్షం దంచికొట్టిందో గంగారం ప్రజలు ఆ గంగను దాటలేరు

మహబూబాబాద్ జిల్లా

జన సముద్రం న్యూస్ రిపోర్టర్ 30జూలై 2024 గంగారం మండల కేంద్రం లో ప్రధాన రహదారి నుండి హాస్టల్ గుంపు జెజ్జరివారిగింపు గుడిపడు మీదుగా కోమట్లగూడెం పొనుగొండ్ల బస్సులు వెళ్ళే రహదారి మీద ఉన్న.. లో లెవల్ కల్వర్టు దీనస్థితి ఇది గట్టిగా ఒకటి రెండు రోజులు వర్షం పడిందో పైన ఉన్న ఎర్ర చెరువు మత్తడి కూడా పోస్తుంది ఆ .లో లెవల్ కల్వర్టు దగ్గర దాదాపు 5..6 ఫీట్ల ఎత్తులో వరద ఉధృతి ఉండి గంగారం హాస్టల్ గుంపు జేజ్జరివారిగుంపు గుడిపాడు గ్రామాల ప్రజలు ఆ కల్వర్టు దాటి బయటకు రాలేరు అత్యవసరం ఐతే మనుష్యులు ఒకరిని ఒకరు చేతులు పట్టుకొని చిన్న పిల్లల్ని ఎత్తుకొని దాటించిన రోజులు లేకపోలేదు ఆ కల్వర్టు దగర నీరు ఉధృతంగా ప్రవహించింది అంటే ఆ రూట్ లో వెళ్ళే బస్సులు జంగాలపెల్లి.పోనుగొండ్ల బస్సులు గంగారం ఊరిలో నుండి వెళ్లకుండా గంగారం సెంటర్ నుండి రిటర్న్ గా వెళ్లిపోతాయి ఆ..లో లెవల్ కల్వర్టు కూడా దాదాపు 20 సం.రాలా క్రితం నిర్మించడం తో పూర్తిగా దెబ్బతిని ఉంది కాబట్టి గంగారం ప్రజలు పడుతున్న కష్టాలు చూసి అయిన ప్రభుత్యం స్పందించి ఆ .లో లెవల్ కల్వర్టు స్థానం లో .హై లెవల్ బ్రిడ్జి.నిర్మించాలని గంగారం గ్రామస్తులు చింత రవి చింత వినోద్ రంజిత్ జెజ్జరి లక్ష్యయ్య జెజ్జరి వెంకన్న గంగారం గ్రాడ్యుయేట్ కమిటీ అధ్యక్షులు జెజ్జరి రాము సమ్మయ్య మాజీ సర్పంచి కుంజా ముత్తయ్య ఇంక తదితరులు కోరుతున్నారు..




## పెన్షనర్స్ సమస్యల సాధనకై ఇందిరాపార్క్ వద్ద మౌనదీక్ష

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్ జులై 30:

పెన్షనర్స్ సమస్యల సాధనకై మంగళ వారం రోజున హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ పెన్షనర్స్ జాక్ సమక్షములో జరిగిన మౌన దీక్ష శిభిరంలో కరీంనగర్ జిల్లా నుండి జేఏసీ ప్రతినిధులు హాజరైనారు. ఈసందర్భంగా జాక్ ప్రతినిధులు తెలంగాణ అల్ పెన్షనర్స్ %డ%రిటైర్డ్ పెర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు గౌరవధ్యక్షులు శ్రీ చందుపట్ల జనార్ధన్, కట్టా నాగభూషణం చారి మరియు ప్రధాన కార్యదర్శి గడ్డం అశోక్ గారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డిఎ లను వెంటనే మంజూరు చేస్తూ ఐఆర్ ను 5%నుండి 20%కు తక్షణమే పెంచాలని మరియు నూతన పిఆర్సి ని వెంటనే ప్రకటించి జూలై 2023 నుండి అమలు చేయాలనీ ప్రభుత్వంను డిమాండ్ చేసినారు. అదే విధంగా పెన్షనర్స్ ఆరోగ్య పరిరక్షణ కొరకు ప్రతి జిల్లాలో రెండు వెల్నెస్ సెంటర్స్ ఏర్పాటు చేసి పెన్షనర్స్ సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రము రాజధాని హైదరాబాద్లో పెన్షనర్సుకు ప్రత్యేక డైరెక్టరేట్ ను ఏర్పాటు చేయాలనీ కోరినారు ఈకార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు బొంగోని వెంకటయ్య,ఎనమనగండ్ల రామస్వామి, గరిగే చంద్రయ్య, యం. డి .హస్సన్, భోగం రాజయ్య, సురేందర్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిచ్చి రైతుల మేలు కోసం ప్రత్యేకంగా రుణమాఫీ పథకం తెచ్చిందని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే తెలిపారు.



(జన సముద్రంయాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి)జూలై 30మంగళవారం నాడు రైతు రుణ మాఫీ రెండవ విడుత నిధుల విడుదల కార్యక్రమం పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ, కోఆపరేటివ్, బ్యాంకర్ల అధికారులు పాల్గొన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభా ప్రాంగణం నుండి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి రెండవ విడుత ఋణ మాఫీ నిధుల విడుదల ప్రకటన ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. అనంతరం జిరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ. రెండవ విడుత రైతు రుణ మాఫీ నిధుల విడుదల పట్ల రైతులందరికీ శుభాకాంక్షలు తెలియచేస్తున్నానని అన్నారు. ఈరోజు జిల్లాలో 17 రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమం క్రింద రైతులు ముఖ్యమంత్రి సందేశాన్ని చూశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి రైతుల మేలు కోసం రైతు రుణ మాఫీ పథకం తెచ్చిందని, తేదీ.12-12-2018 నుండి తేది.09-12-2023 వరకు రైతుల రుణాలకు సంబంధించి రెండు లక్షల వరకు రుణ మాఫీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈనెల 18 న మొదటి రుణ మాఫీ క్రింద ఒక లక్ష రూపాయల వరకు జిల్లాలో 36,483 మంది రైతులకు 199 కోట్ల 87 లక్షలు రుణ మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం రెండవ విడుత రైతు రుణ మాఫీ క్రింద ఈరోజు జిల్లాలో 16,143 మంది రైతు కుటుంబాలకు 165 కోట్ల, 87 లక్షల 29 వేల 511 రూపాయలు రుణ మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు సకాలంలో రుణం అందిస్తే విత్తనాలు, పెట్టుబడికి ఉపయోగం అవుతుందని, రైతులకు రుణం భారంగా మారినందున రుణ మాఫీ చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లా స్థాయిలో రైతులకు రుణమాఫీపై ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కరించడానికి 08685- 293312 టోల్ ఫ్రీ నెంబరులో సంప్రదించాలని, ప్రతి క్లస్టర్ రైతు వేదికలలో రైతులు తమ ఆధార్ వివరాలతో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదిస్తే వారు అన్ని విషయాలపై కావలసిన చర్యలు తీసుకుంటారని సూచించారు. బ్యాంకర్లు రుణమాఫీ ప్రక్రియలో కీలకపాత్ర పోషించాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణ మాఫీని రైతులకు చేరేలా చర్యలు తీసుకోవాలని, రెన్యువల్ చేయాలని సూచించారు.కార్యక్రమంలో రైతులు శీశైలం, మంగమ్మ, మల్లేశం, శ్రీహరి, సావిత్రి తమకు రుణమాఫీ కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ తిరిగి వ్యవసాయానికి పెట్టుబడిగా వాడతామని తెలిపారు. చివరగా రైతులకు రుణ మాఫీ చెక్కులను జిల్లా కలెక్టరు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, ఏరువాక శాస్త్రవేత్త అనిల్ కుమార్, జిల్లా లీడ్ మేనేజరు శివరామకృష్ణ, జిల్లా సహకార అధికారి నాగమణి, అధికారులు పాల్గొన్నారు.

## మహిళలను ఆర్థికంగా శక్తిమంతులు చేయడమే "మహిళా శక్తి" పథకం ముఖ్య ఉద్దేశమని, మహిళా శక్తి పథకాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే



(జనసముద్రం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి)జూలై 30 మంగళవారం నాడు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా శక్తి కార్యక్రమంపై సంబంధిత శాఖలైన గ్రామీణ అభివృద్ధి, సెర్ప్, నాబార్డ్, లీడ్ బ్యాంకు, పశు, మత్స్య, వ్యవసాయ, స్త్రీనిధి, పరిశ్రమలు, విజయ డైరి తదితర శాఖల అధికారులు, జిల్లా సమాఖ్య, మండల సమాఖ్యల ప్రతినిధులతో జరిగిన సమన్వయ సమావేశంలో ప్రణాళిక రూపకల్పన, అమలుపై సమీక్షించడం జరిగింది.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... మహిళలను ఆర్థికంగా శక్తిమంతులను చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని, ఈ పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా నెరవేర్చాలని సూచించారు. స్వయం సహాయ సంఘాల ద్వారా పలు రకాల సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడం మహిళా శక్తి పథకం ప్రధాన ఉద్దేశాలని అన్నారు. సూక్ష్మ తరహా పరిశ్రమలను గుర్తించి, అందులో సంఘాలను ప్రోత్సహించడం, ఆయా సంఘాలలో మహిళలు తమ నైపుణ్యాలకు తగ్గ ఉత్పత్తులను ఎంచుకుని, ఆ ఉత్పత్తులకు అవసరమైన నైపుణ్యాన్ని అందించడం, ఉత్పత్తికి అవసరమైన ఆర్థిక సహకారం కోసం బ్యాంక్ లింకేజీల సదుపాయం కల్పించడం, ఉత్పత్తి అయిన సరుకులు మార్కెటింగ్ కు అవసరమైన ప్రణాళికలు, సహకారం అందివ్వడం మహిళాశక్తి పథకంలో భాగమని తెలిపారు. మైక్రో ఎంటర్ప్రైజెస్, పర్మనెంట్ స్టిచింగ్ సెంటర్లు, పాడి గేదెల పెంపకం, మొబైల్ ఫిష్ అవుట్ లెట్, పాల డైరీల ప్రోత్సాహం, మీసేవ కేంద్రాలు, మహిళా శక్తి క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, వ్యవసాయ అనుబంధ పరికరాలు, ఈవెంట్ మేనేజ్మెంట్ లు తదితర 14 రకాల జీవనోపాదులు ఇందులో భాగమని తెలిపారు. మహిళా శక్తి పథకంలో జిల్లాలో 2024- 25 సంవత్సరానికి 12,451 యూనిట్లకు పథకం వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలను లాభసాటి ఎంట్రపేన్యూర్లుగా తీర్చిదిద్దడానికి మహిళా శక్తి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేసి వారికి స్త్రీనిధి బ్యాంకు రుణాలను టైఅప్ చేయాలని తెలిపారు. లబ్ధిదారులు తమ పథకాలు ఎల్లకాలం నడుపుకునేలా మార్కెట్టింగ్ అవకాశాలపై దృష్టి పెట్టాలన్నారు. బ్యాంకులు ముందుగానే కావలసిన డాక్యుమెంట్ల చెక్ లిస్ట్ గ్రూపులకు అందించి రుణ సౌకర్యాన్ని సులభతరం చేయాలని, ఇందుకోసం సంబంధిత శాఖలు ముందుగానే డైరెక్ట్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేసుకోవాలని, ముందుగా కొన్ని మోడల్ పైలట్ ప్రాజెక్టులను ప్రారంభించాలని, తద్వారా పథకాల నిర్వహణ, మార్కెట్టింగ్ అంశాలపై అవగాహన, మెలకువలు తెలుస్తాయని అన్నారు. కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.ఏ. కృష్ణన్, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. శ్రీనివాస్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక, కార్యదర్శులు సంతోష, మౌనిక తదితరులు పాల్గొన్నారు.



## ఆశా వర్కర్లను ముందస్తు అరెస్టు

ఎల్కతుర్తి జులై 30 జన సముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండల కేంద్రంలో నుండి పి హెచ్ సి లోని ఆశా వర్కర్స్ అందరూ హైదరాబాదులోని కోటి ఎన్ హెచ్ ఎం కమిషనర్ ఆఫీస్ ముందు ధర్నాకి వెళ్తుండగా ఉదయం ఐదు గంటల సమయమున మమ్మల్ని వెలకతి పోలీస్ సిబ్బంది అరెస్టు చేసి తీసుకొని వెళ్ళినారు మా డిమాండ్ 18 వేల రూపాయలు ఫిక్స్ వేతనం ఏ ఎం సి టార్గెట్ తీసివేయాలి ఉద్యోగ భద్రత కల్పించాలి ఈ ఎఫ్ ఐ పి ఎఫ్ కల్పించాలి జాబ్ షాటు కల్పించాలి పని భారం తగ్గించాలి అని కోరారు ఈ కార్యక్రమంలో బొంకూరి సునీత జంపాల రాధిక ఇసంపెల్లి రజిత జంపాల రమ గబ్బేటి శ్రీలత స్వర్గం నర్మద కావ్యంపల్లి కవిత భయ్యా కవిత ఐరెడ్డి కవిత పోలు భాగ్యలక్ష్మి ఎండి ఆసీన ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు



## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన పొన్నం అనూప్

ఎల్కతుర్తి జులై 30 జన సముద్రం న్యూస్

ఎల్కతుర్తి మండలం కోతుల నడుమ గ్రామానికి చెందిన ఇటీవల అకాల మరణం చెందిన ఎర్రోళ్ల చంటి. వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పొన్నం అనూప్ పరామర్శించారు. వీరితోపాటు రఘుగౌడ్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సుకినే సంతాజి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు డాక్టర్ రమేష్ బాబు శనగరపు వెంకటేష్ ఎర్రోళ్ల చైతన్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబాల శ్రీకాంత్ ఎర్రోళ్ల సురేష్ రాజేష్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## చిగురు మామిడి యూత్ కాంగ్రెస్ అధ్యక్ష బరిలో బోయిని వేణుగోపాల్



జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్ జులై 30:కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న యువజన కాంగ్రెస్ ఎన్నికల నేపథ్యంలో,తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల పోటీలో భాగంగా, కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త బోయిని వేణుగోపాల్ చిగురు మామిడి మండల అధ్యక్షులుగా నామినేషన్ వేశారు.ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జెండా తప్ప ఇంకో జెండా తెలియకుండా పెరిగి కష్ట నష్టాల్లో సైతం పార్టీ కోసం పనిచేసి మండలంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ముందుంటూ ఒక కార్యకర్తగా సోషల్ మీడియా కో- కన్వీనర్ కాంగ్రెస్ పార్టీ కోసం, అహర్నిశలు పని చేసిన తనను చిగురుమామిడి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా దీవించి గెలిపించగలరని కోరుకుంటున్న అని ఒక ప్రకటనలో తెలిపారు





## కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటున్న పొన్నం అనూప్ ఎర్రోళ్ల చంటి కుటుంబాన్ని పరామర్శించిన పొన్నం అనూప్

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ జులై 30:ఎల్కతుర్తి మండలం

కోతులనడుమ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల చంటి (ఎన్ ఐ టి) పి హెచ్ డి స్టూడెంట్ తీవ్ర జ్వరం తో ఇటివల అకాల మరణం చెందినారు.వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పొన్నం అనూప్ గారు పరామర్శించారు.అతని పాప కూడా అనారోగ్యం తో ఉండటం తీవ్రమైన ఆర్థిక సమస్యలతో నలిగిపోతున్న వారి కుటుంబంను ఆదుకుంటాము అన్నారు.వీరితోపాటు రఘు గౌడ్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సుఖిని సంతాజ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు డాక్టర్ రమేష్ బాబు శనగరపు వెంకటేష్ ఎర్రోళ్ల చైతన్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబాల శ్రీకాంత్ ఎర్రోళ్ల సురేష్ రాజేష్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు



## గిరిజన వసతి గృహాల్లో సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు వినతి

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి:-గిరిజన ప్రభుత్వ బాల బాలికల వసతి గృహాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు అజ్మీర కిషన్ నాయక్ డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంతుకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్,గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్య నరేష్,ప్రధాన కార్యదర్శి ధరావత్ రాజు నాయక్,ఉపాధ్యక్షులు బానోత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా పాలనకు పాలాభిషేకం చేసిన తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్ జూలై 30తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించినటువంటి కళాకారులకు గత ప్రభుత్వం 583 మంది కళాకారులకు ఉద్యోగాలు ఇచ్చి వారికి స్వరాష్ట్రంలో తగిన గౌరవం అందించింది. గత పది సంవత్సరాల నుండి 24,514 రూపాయల గౌరవ వేతనం ఇచ్చి వారికి తగిన స్థానాన్ని ఇచ్చింది ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటే ఏమిటో నిరూపించుకుంది 583 మంది కళాకారులకు పిఆర్సి పెంచి 24,514 ఉన్న జీతాన్ని 31,868 రూపాయలకు పెంచి కళాకారుల జీవితాల్లో వెలుగులు నింపింది కళాకారులకు సముచిత స్థానాన్ని ఇచ్చి వారిని జీవితాల్లో వెలుగులు నింపినటువంటి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి మరియు ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రివర్యులు బట్టి విక్రమార్క గారికి సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారికి కరీంనగర్ జిల్లా స్థానిక మంత్రి అయినటువంటి పొన్నం ప్రభాకర్ గారికి తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పాలాభిషేకంతో వారిని కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రముఖ కళాకారులు వడ్లకొండ అనిల్ కుమార్ ,గర్జన బాబ్జి, ఎండి రహీం ,తుమ్మనపల్లి రాజు, ఎర్ర సురేష్ ,పుల్లా శ్రావణ్ కుమార్, మహాదేవుని శ్రీధర్ ,ఆవునూరి కోమల, పుల్ల వెంకన్న, ఎండి నిజాముద్దీన్, రావుల తిరుపతి, కొంకట తిరుపతి, పద్మ ,మోరేసంపతి ,వేల్పుల విజేందర్, దొగ్గల శ్రీధర్ ,జీడి సుధాకర్, ప్రముఖ కళాకారులు పాల్గొనడం జరిగింది.



## మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి గర్భిణీ మహిళ ఆరోగ్యమే

### బలమైన సమాజానికి పునాది జెండర్ స్పెషలిస్ట్ స్వప్న

జనసముద్రం : జూలై 30 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ) పెద్దపల్లి జిల్లాలోని రామగుండం డివిజన్ లోని గణేశ్ నగర్,ద్వారకా నగర్ లో మంగళవారం జరిగిన సెక్టర్ మీటింగ్ లో పెద్దపల్లి జిల్లా మహిళా సాధికరిత కేంద్రం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 100 రోజుల సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బాగంగా జెండర్ స్పెషలిస్ట్ స్వప్నా, ఫైనాన్స్ లిట్రాసి స్పెషలిస్ట్ సంధ్యరాణి, మాట్లాడుతు.... ఆడపిల్లల పట్ల లైంగిక వేది%శీ%పులు రోజు రోజుకు ఎక్కువ అవుతున్నాయని అడపిల్లలకు భద్రత కరువు అవుతుందని, ఇలా%శీ%టి ధారుణాలు చేసే వారు ఎక్కువగా మన చుట్టే ఉంటారాని ఎవరిని నమ్మ వద్ద ని,జాగ్రతగా ఉండల ని,గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి అంగన్వాడి సెంటర్ కీ వచ్చే పిల్లలకు చెప్పాలని, బాలింతలకి తెలియజేయలని,వివరించారు,ఆడపిల్లల సంఖ్య రోజు రోజుకి తగ్గిపోతుందని,ఆడపిల్లల రేటును పెంచడానికి కేంద్ర ప్రభుత్వం, బేటీ బచావో బేటీ పడవో పతకం ఏర్పాటు చేసారని చెప్పు, అంగన్వాడి సెంటర్లో నమోదైన రెండవ కాన్పు వారిపైన అంగన్వాడి సిబ్బంది ప్రత్యేక శ్రద్ద చూపాలని,తల్లి పాల గొప్పతనం గురించి వారికి చెప్పాలని అంగన్వాడి కేంద్రం అంటే ప్రతి మహిళకి పుట్టినిల్లు వంటిదని చెప్పు..అత్యవసర సమయలలో హెల్ప్ లైన్ నంబర్లు 181,100,112,1098,104,155209 వినియోగించు కోవలని చెప్పారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందరు వినియోగించు కోవాలని, ప్రభుత్వ పథకాల పట్ల అందరికీ ఆవగాహన ఉండాలని, వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్ వైసర్లు:శరీన్,విష్ణు ప్రియ, అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.



## సీఎంరేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

జనసముద్రం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న వ్యాయామ విద్యా ఉపాధ్యాయ మరియు పండిత అప్గ్రేడషన్ , ప్రమోషన్లు బదిలీల కొరకు అనునిత్యం కృషి చేసినటువంటి గాలిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ,ప్రమోషన్, అప్గ్రేడషన్ బదిలీలు కల్పించినటువంటి ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి ,భువనగిరి యాదాద్రి జిల్లా ఎస్ఏ పీడీ, పి ఈ టి ల తరఫున ధన్యవాదాలు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయ లు సీఎం గారికి మంత్రి వర్గానికి , ప్రజా ప్రభుత్వానికిధన్యవాదము భువనగిరి జూనియర్ కాలేజ్ మైదానంలో ఏర్పాటుచేసిన సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు,ఈ యొక్కకార్యక్రమం లో ఉపాధ్యాయుల సమస్యలు సాధించడంలో మా ముఖ్యమంత్రి మంత్రులకు,మా ప్రజా ప్రభుత్వం,ప్రభుత్వ సలహా దారులు వేం నరేందర్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అదేవిధంగా యాదాద్రి జిల్లా విద్యాశాఖ అధికారి కె నారాయణ రెడ్డి ఉపాధ్యాయులకు ఎవ్వరికి కూడా నష్టం జరగకుండా చర్యలు తీసుకొని ఈ యొక్క బదిలీలు ప్రమోషన్ అప్గ్రేడేషన్, ప్రక్రియ పూర్తి చేశారు. అదేవిధంగా , ప్రస్తుత జిల్లా విద్యా శాకాధికారి ప్రశాంత్ రెడ్డి గారు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అర్ధరాత్రి వరకు ఉండి ఉపాధ్యాయ అప్గ్రేడేషన్,ప్రమోషన్ బదిలీల కార్యక్రమాన్ని పూర్తి చేశారు. యాదాద్రి విద్యాశాఖ కు ఉపాధ్యాయ కృతజ్ఞతలు తెలియ జెస్తున్నాము ఈ కార్యక్రమంలో నాతి మల్లేశం గౌడ్,గడసంతల భాస్కర్ స్కూల్ అసిస్టెంట్ వ్యాయామఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎయిడెడ్ స్కూలుకి సంబంధించి పరీక్ష నిర్వహించారు....


# రిజల్ట్ ఇవ్వడంలో... పోస్టింగులు ఇవ్వడంలో... జోప్యానికి..! కారణాలేంటి

**విద్యాశాఖ...!! ఉన్నత అధికారులే, నిరుద్యోగులను మోసం చేస్తుంటే..**

**హెచ్ఎంఎం హై స్కూల్.. 12 పోస్టులకి ఎగ్జామ్స్ రాసిన రిజల్ట్ ఎక్కడ ఏపీ సి ఎస్ సి వారు, ఆర్జేడి, మరియు డి ఈ ఓ, సమాధానం చెప్పాలి**


**ఫిబ్రవరి 27న 28న వెరిఫికేషన్, మరియు ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ, సెలెక్టింగ్, మరియు డ్యూటీస్ ఇచ్చేయడం ఏంటయ్యా...**













అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 30 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూర్ నియోజకవర్గంలో రైల్వే కోడూరు పట్టణమునందు హెచ్ ఎం ఎం హై స్కూల్ నందు 12 పోస్టులు కు ఏపీ సి ఎస్ సి వారు, మరియు ఆర్జెడి, మరియు డీఈవో, స్కూల్ కరస్పాండెంట్ దేవ సుందరం స్కూల్ వేకెన్సీ పోస్టులు ఉన్నాయని ఒక పేపర్లో చిన్న అడ్వర్టైజ్మెంట్ ఇచ్చి... టెట్టు, బిఈడి ఉన్నవాళ్లు ఈ ఉద్యోగాన్ని అర్హులు అంటూ పేపర్ స్టేట్మెంట్ ఇవ్వడం ఇచ్చిన తరువాత 276 మంది అప్లికేషన్స్ వెయ్యడం జరిగినది వీరందరికీ కరస్పాండెంట్ దేవ సుందరం మరియు డీఈవో వరలక్ష్మి ఫిబ్రవరి 14వ తేదీ ఒక్కరోజు మాత్రమే వెరిఫికేషన్ అని చెప్పి ఫిబ్రవరి 12వ తేదీ రిజిస్టర్ పోస్ట్ చేయడం... జరిగిందని అందులో రిజిస్టర్ పోస్ట్ అందినవారు వాళ్ళ ఇంటి దగ్గర ఉన్న వాళ్ళు మాత్రమే 22 మంది హాజరు కావడం వాళ్లకు మాత్రమే ఫిబ్రవరి 27 మరియు 28వ తేదీన ఒరిజినల్ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్... 27వ తేదీ చేయడం 28వ తేదీ నాడు ఎక్స్పర్ట్ టీచర్స్ మరియు స్కూల్ హెడ్ మాస్టర్స్ వారి సబ్జెక్ట్స్ గల టీచర్స్ రావడం. వారికి వచ్చిన కాల్ లెటర్స్ చెక్ చేయడం అప్పటికప్పుడే కొస్చన్ పేపర్స్ రడీ చేయడం.. అదే రోజున ఎగ్జామ్ పెట్టడం.. జరిగిందని కొంతమంది తెలపడం జరిగినది. ఆన్సర్ పేపర్ తో కుషన్ పేపర్ కూడా వారే తీసుకోవడం ఏంటయ్యా అంటూ గుర్తుకొచ్చారు.. అంతేగాక ఆ ఎగ్జామ్ రాసిన వారిలో కూడా ఎవరైతే పోస్ట్ కు డబ్బులు కట్టుకుంటారో...వాళ్ళ మాత్రమే ఉంచుకుని అదే రోజున సాయంత్రం ఏడు గంటల నుండి 8 గంటల మధ్యలో వాళ్లకు మాత్రమే పోస్టింగ్లు ఇచ్చినట్టు చెప్పడం జరిగిందని తెలపడం జరిగినది.. ఆ తరువాత మీరు ఇచ్చిన కొస్చన్ పేపర్స్ కు మేము రాసిన ఆన్సర్ కు ఎన్ని మార్కులు వచ్చాయి, మా ర్యాంకు ఎంత అని అడిగితే మీకు మల్ల పోస్టులు కవర్స్ లో పంపిస్తామని చెప్పి ఇప్పుడు వరకు మాకు ఎటువంటి పేపర్ కూడా మాకందనివ్వకుండా చేసి బీఈడీ గానీ టెట్ కానీ లేని వ్యక్తులకు ఉద్యోగాలు ఇచ్చామని ప్రకటించు కుని అందులో ఇప్పుడు ఉన్నవాళ్లు కొంతమంది దొంగ సర్టిఫికెట్ తో ఉన్నారని.. అంతేకాక ఇప్పుడున్న వాళ్లలో టెట్ కానీ బీఈడీ కానీ సర్టిఫికెట్స్ లేని వాళ్లకు కూడా స్కూల్లో టీచింగ్ పోస్టులు ఇవ్వడం ఏమిటి అంటూ చాలామంది కాల్ లెటర్స్ వచ్చిన అక్కడ హాజరైనటువంటి వ్యక్తులు విలేకరులకు ఫోన్ చేసి ప్రశ్నిస్తూ అడగడం జరుగుతున్నది వీళ్ళకి సమాధానం చెప్పవలసిన బాధ్యత ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ సిఎస్సి వారు మరియు ఆర్జెడివారు మరియు డీఈఓ వారు మరియు హెచ్ ఎం ఎం హై స్కూల్ కరస్పాండెంట్ దేవ సుందరం సమాధానం చెప్పవలసిన పూర్తి బాధ్యత మీకున్నది అంటూ బాధ్యులు ప్రశ్నించడం జరుగుతున్నది, వీరికి సమాధానం చెప్పవలసిన బాధ్యత మీది కనుక సమాధానం చెప్పాలి. లేనియెడల మేము అందరమూ కలిసి హైకోర్టులో ప్రైవేటు కేసు వేస్తామని తెలియజేయడం జరుగుతున్నది.. కనుక వీళ్ళందరూ బాధ్యుల అయినటువంటి నిరుద్యోగులకి సమాధానం చెబుతారో లేక కోర్టు మెట్లు ఎక్కుతారో వేచి చూడాలి మరి అంటున్న విశ్లేషకులు... రిటైర్డ్ ఉపాధ్యాయులు చెప్పుకొస్తున్నారు..

## విద్యాశాఖవెంటనే వెబ్ఆప్షన్ విడుదల చేయాలి

### మంత్రి సుదర్శన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి MSF



జన సముద్రం న్యూస్,30జూలై,అనంతపురం.మంత్రి సుదర్శన్ మాట్లాడుతూఆర్ట్సకళాశాల యాజమాన్యం వెంటనే వెబ్ ఆప్షన్ ని ఓపెన్ చేయాలని విద్యార్థులకు సమాయానికి వెబ్ ఆప్షన్ విద్యాశాఖ విడుదల చెయ్యాలని డిమాండ్ చేస్తున్నామన్నారు వెబ్ ఆప్షన్ లేక విద్యార్థులతోపాటుగా తల్లిదండ్రులు అనేక ఇబ్బందులు గురైతున్నార నివెబ్ ఆప్షన్ఓపెన్ కాక ౕపోతే రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు సార్ వెంటనే స్పందించివెబ్ ఆప్షన్లు విడుదల చేసే విధంగాస్పందించాలనిఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాం లేనిపక్షంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు సార్ గారిని కలిసి అధికారులపై కంప్లైంట్ చేస్తాం తెలియజేస్తూ న్నాము శింగనమల నియోజకవర్గం అధ్యక్షులు మిద్దె గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం లోకి చేరిన వైసీపీ కౌన్సిలర్ సభ్యులు

జనసముద్రంన్యూస్, జులై 30, పల్నాడు జిల్లా, మాచర్ల, వెల్దుర్తి.

మాచర్ల పట్టణంలోని వైసీపీ కౌన్సిలర్లు మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమక్షంలో సోమవారం టీడీపీ లో చేరి జరిగింది. వారిలో ఇద్దరు కౌన్సిలర్లు మరో 6గురి కౌన్సిలర్ ల భర్తలకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాచర్ల మున్సిపాలిటీ ని అందరం కలిసి సమిష్టిగా అభివృద్ధి చేద్దామని అన్నారు. తాజా చేరికలతో మున్సిపాలిటీ లో 30మంది కౌన్సిలర్ ల బలం ఉన్న వైసీపీ 20కి పడిపోగా, ఒక కౌన్సిలర్ కూడా లేని టీడీపీ బలం 10కి పెరిగినట్లు అయింది.



## సోను సూద్ పుట్టినరోజు సందర్భంగా జీవనజ్యోతి అనాధ ఆశ్రమంలో అద్భుత అన్నదానం

రైల్వే కోడూరు జనసముద్రం జులై 30 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం అప్పారావు సర్కిల్ కాశీనగరం నందు వెలసియున్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో దాన కర్ణుడు దయామయుడు స్ఫూర్తి ప్రదాత భారతదేశము నందు ఎంతోమంది పేదలను ఆదుకున్న అతి మిక్కిలి మనసున్న సోను సూద్ జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమమునందు చిన్నారులు వయోవృద్ధులు, దివ్యాంగులు, బాల బాలికలతో కలిసి సోను సూద్ పుట్టినరోజు పండుగను అంగరంగ వైభవంగా అనేక రకాలైన స్పెషల్ భోజనాలను దాదాపు 180 మంది పైబడి ఆకలి తీర్చుకున్న మరుపు రాని పండుగ సోనూసూద్ పుట్టినరోజు వేడుక ఆశ్రమంలో ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ సోనూసూద్ వారికి ప్రత్యేకమైన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు



## మానవతా ఆధ్వర్యంలో విద్యాసామాగ్రి పంపిణీ

జనసముద్రం న్యూస్,కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, జూలై 30,ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కొయ్యలగూడెం తొమ్మిదవ వార్డు ఎంపీపీ స్కూల్లో విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేస్తున్న మానవతా సంస్థ. కొయ్యలగూడెం మానవతా మండల శాఖ ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు విద్యాపరంగా ఎంతో లబ్ధి చేకూరుతోందని వారిచ్చిన సహకారంతో విద్యార్థులు విద్యలో రాణించాలి అని ఎంఈఓ జె సురేష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం తొమ్మిదవ వార్డు ఎంపీపీ స్కూల్లో సంస్థ అధ్యక్షులు మాటూరి సుధీర్, ప్రధాన కార్యదర్శి కంభంపాటి సాయికృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరువేల రూపాయలకు పైగా విలువైన విద్యాసామాగ్రిని అందజేసినందుకు ఆయన అభినందించారు. మండల కేంద్రంతో పాటు మారుమూల ప్రభుత్వ పాఠశాలలో అమలు చేసే మానవతా విద్య కార్యక్రమంలో భాగంగా వారికి కావాల్సిన వనరులను గుర్తించి అందజేస్తున్నట్లు సీనియర్ సభ్యులు ముప్పనాపల్లి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సభ్యులు ఎస్బిజి శేఖర్, గద్దె రామ్మోహన్, బొమ్మ మోహన్ రావు, సత్యనారాయణ గుప్తా, గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపాలిటీ ఆఫీసు లో జరిగిన కౌన్సిల్ సమావేశం హాజరైన నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి

జనసముద్రంన్యూస్, జులై 30, పల్నాడు జిల్లా, మాచర్ల.

పట్టణంలోని మున్సిపాలిటీ ఆఫీసు లో కౌన్సిల్ సమావేశం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇప్పటికి కౌన్సిల్ ఏర్పడి 40నెలలు పూర్తి అయింది, ఇక 20నెలలే మిగిలి ఉంది, ఈ 20 నెలలైనా కష్టపడి చిత్తశుద్ధితో పని చేస్తే కౌన్సిల్ కి మంచి గౌరవం దక్కుతుందని , లేకపోతే చరిత్ర హీనులుగా ఈ కౌన్సిలర్లు మిగిలిపోతారని సభ్యులను ఉద్దేశించి అన్నారు. కౌన్సిల్ సభ్యులు అయిన తరువాత ప్రజలకు కనీస న్యాయం చేయాల్సిన బాధ్యత మీపై ఉందని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వం లో ఏ కౌన్సిల్ సభ్యుడు సమస్యల గురించి సమావేశం లో మాట్లాడారని, మీటింగ్ పెడతారు,. టీ స్నాక్స్ ఇస్తారు, సంతకాలు పెడతారు, పోతారని ఈ సందర్భంగా అన్నారు. బోర్లు వేశారు సరే , కరెంట్ బిల్లు 140 వస్తుంటే ప్రజల కోసం వేసిన బోర్ల ద్వారా ప్రైవేటు వ్యక్తులు నీళ్ళ దందా చేస్తున్నారని , వీరిని పరిశీలించి వారిపై కూడా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎవరైతే ప్రభుత్వ స్థలాల్లో బోర్లు వేశారో వాటిని మున్సిపల్ అధికారులు స్వాధీనం స్వాధీనం చేసుకోవాలని అన్నారు. పార్టీ రహితంగా ప్రజలందరికీ వాటిని అందించాలన్నారు. అసెంబ్లీలో ప్రతి పక్షం లేకపోయినా ప్రజల పక్షం కూడా మేమే వహిస్తూ ప్రజల సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తాం. గత ప్రభుత్వం లో పనులు చేయకుండానే మున్సిపాలిటీ నిధులు దారి మళ్ళాయి అని కొంతమంది కౌన్సిల్ సభ్యులు చెప్పారని, వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. మున్సిపాలిటీ లో ప్రతి ఒక్క రూపాయి ఏయే పనులకు ఖర్చు చేశారో చెప్పాలని మున్సిపల్ కమిషనర్ ని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి కోరారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం31,జూలై,2024

# పరిశుద్ధ కార్మికులకు పరికరాలు అందజేసిన భువనగిరి మున్సిపల్ చైర్మెన్ పోతాం శెట్టి వెంకటేశ్వర్లు

జనసముద్రం న్యూస్ జూలై 30
యాదాద్రి భువనగిరి జిల్లా (ప్రతినిధి)

నేడు భువనగిరి పురపాలక సంఘ పరిధిలో మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించుటకు గాను పారిశుద్ధ్య పరికరాలు అనగా తోపుడు పండ్లు, రిక్షాలు, పారలు, జబ్బలు, చీపుర్లు, కొడవళ్ళు, కత్తులు, గడ్డపారాలు, మొదలగునవి సుమారు రూ.10.00 లక్షలతో కొనుగోలు చేసిన వాటిని చైర్పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మరియు మున్సిపల్ కమిషనర్ పి. రామాంజుల రెడ్డి కార్మికులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ శానిటేషన్ లో ఎటువంటి అంతరాయం కలగకుండా కార్మికులకు అన్ని వసతులను పూర్తిస్థాయిలో కల్పిస్తున్నామని పట్టణ



ప్రజలకు మెరుగైన పారిశుద్ద్యం అందించడమే మా లక్ష్యం అని తెలిపారు. ఇటి కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో వృత్తి లో గీత కార్మికుడికి గాయాలు



(జనసముద్రం న్యూస్ జూలై 30
యాదాద్రి భువనగిరి జిల్లా (ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రానికి చెందిన బొల్లెపల్లి సత్తయ్య గౌడ్ ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి మొకు జారి క్రింద పడగా తీవ్ర గాయాలయ్యాయి. అతడిని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భువనగిరికి తీసుకెళ్లగా అక్కడ డాక్టర్ లు ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకువెళ్లాలని సూచించడం జరిగింది. అతడిని సుప్రజా హాస్పిటల్ నాగోల్ కు తీసుకు వెళ్లడం జరిగింది. అతని కుటుంబానికి ప్రభుత్వపరంగా ఎక్స్గ్రేషియా మంజూరు చేయాలని ఎక్సైజ్ జిల్లా అధికారులను కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ కోరడం జరిగింది.

# తాత్కాలికంగా రైల్వే గేట్ మూసివేత

యాదాద్రి భువనగిరి జిల్లా
జూలై.30,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ వలిగొండ మండలం నాగారం-చౌటుప్పల్ గ్రామాల మధ్య ఉన్న రైల్వే గేట్ లో పనులు జరుగుతున్నందున రైల్వే గేట్ ను రెండు రోజులు జూలై 31నుంచిఆగస్టు 1 వరకు తాత్కాలికగా మూసివేస్తున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ తెలిపారు.ప్రజలు గమనించి దానికి ప్రత్యామ్నాయ



మార్గాలు ఎంచుకొని ప్రయాణించాలని పేర్కొన్నారు.

# ఈన్యాయసేవాధికార సమితి వారితో సార్ప్ సఖి సమన్వయ అవగాహన సమావేశం

(జనసముద్రం న్యూస్ జూలై 30
యాదాద్రి భువనగిరి జిల్లా (ప్రతినిధి)

సార్ప్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయసేవాధికార సమితి ద్వారా డాక్టర్ ప్రమీల ప్రెసిడెంట్ గారి అధ్యక్షతనజిల్లాసమన్వయసమావేశం న్యాయసేవాధికార సమితి సఖి స్వచ్చంద సంస్థల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముందుగా జిల్లా డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ వి. మాధవి లత సార్ప్ సంస్థ ప్రెసిడెంట్ కు సఖి సి ఎ కు వారి చాంబర్లో కలిసినప్పుడు గృహహింసకు గురైన పేద మహిళలు పిల్లలు డైరెక్టుగా న్యాయ సేవాధికార సమితిని ఉపయోగించుకోండి అని సూచన చేశారు. రూల్స్ ప్రకారం కౌన్సిలింగ్ ఇచ్చి డి ఐ ఆర్ ఫైల్స్ చేయమని చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా డిఫెన్స్ కమిటీ న్యాయవాది జైపాల్ రెడ్డి జిల్లా చీఫ్ డిప్యూటీ లీగల్ ఎయిడ్ జి. శంకర్ న్యాయవాదిజిల్లా న్యాయ సేవాధికార సమితిని బాధితులైన పేదవారు 18 సంవత్సరాల లోపు పిల్లలు మహిళలు సీనియర్




సిటిజన్స్ న్యాయ సహాయాన్ని ఎలా పొందవచ్చు అనే విషయాన్ని ఈ సమావేశానికి వచ్చిన గ్రామస్థాయి గృహింస చట్టం కమిటీ మెంబర్స్ కి అవగాహన కల్పించడం జరిగింది. అలాగే టోల్ ఫ్రీ నెంబర్ 15100 ఎప్పుడైనా అవసరమైనప్పుడు బాధితులు ఈ టోల్ ఫ్రీ నెంబర్ ఉపయోగించుకోవచ్చని వివరించారు. ఈ సమావేశంలో సఖి సిఏ లావణ్య మరియు అడ్వకేట్ సుమలత మరియు సార్ప్ సంస్థ సిబ్బంది శ్రీనివాసరావు, వరలక్ష్మి తది తరులు పాల్గొన్నారు

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది దేవరకొండ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ

జనసముద్రం న్యూస్ దేవరకొండ జులై :30

లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మదినాన్ని పురస్కరించుకొని దేవరకొండ ప్రాంతీయ వైద్యశాల నందు 170 మంది ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్లకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూఘట్టమనేనిబాబురావు మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని తెలిపారు. లయన్స్ మెంబర్స్ పుట్టినరోజు పెళ్లిరోజు వివిధ కార్యక్రమాలు నిర్వహించి పేదలకు ఆహార పంపిణీ తో పాటు సామాజిక సేవ వైద్య ఆరోగ్య విద్యా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి చిలుకూరి నిరంజన్, జోన్ చైర్మన్



వనంబిక్షమయ్య, లయన్స్ సభ్యులు చీదెళ్ళ వెంకటేశ్వర్లు వనం శ్రీనివాసులు కుంచకూరి లక్ష్మణ్ ,కర్నాటి గోవర్ధన్ , నీల బుచ్చయ్య, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

# 10 కిలోల కణితి తొలగింపు దేవరకొండ లో ఎన్నో సార్లు కణితిని తొలగించిన డాక్టర్ రాములు నాయక్



జనసముద్రం న్యూస్ దేవరకొండ జులై. :30

మాడుగుల మండలానికి చెందిన మహిళ నేనావత్ పద్మ భర్త కోటేశ్వరరావు మాన్య తండాకు చెందిన మహిళ గత కొన్ని నెలలుగా కడుపు నొప్పి కడుపు ఉబ్బడముతో బాధపడుతున్న డాక్టర్ని సంప్రదించి సిటి స్కానింగ్ చేయగా కడుపులో పెద్ద కణితి ఉన్నట్లు గుర్తించారు. ఆసుపత్రి సర్జన్ డాక్టర్ రాములు నాయక్, మత్తు వైద్యుడు డాక్టర్ రేణు గోపాల్ నాయక్ ఆపరేషన్ చేసి 10 కిలోల కణితిని విజయవంతంగా తొలగించినారు. ఆపరేషన్ సిబ్బంది , మోతిలాల్ నాయక్ రాంబాబు నాయక్ రాంబాబు సౌజన్య జయరాం పాల్గొన్నారు. సాయంత్రం 4 గంటలకి కణితిని తొలగించడం అని డాక్టర్ రాములు నాయక్ తెలిపారు. ఆపరేషన్ విజయవంతం చేసినందుకు గాను రోగి బంధువులు డాక్టర్ రాములు నాయక్ కూ హాస్పిటల్ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు

# తెలంగాణ పారంపర్య వైద్య మహా సంఘం శిక్షణ శిబిరం... ప్రకృతి పరిరక్షణ, జీవ వైవిధ్యమే ధ్యేయంగా ఆహారమే ఔషధంగా సదస్సు ఏర్పాటు

- దాదాపు 300 మంది వైద్యుల హాజరు...
- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి వైద్యుల రాక...

జనసముద్రం న్యూస్ జూలై 30
యాదాద్రి భువనగిరి జిల్లా (ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా జులై 30 తెలంగాణ ఫారంపర్య వైద్య మహా సంఘం ఆధ్వర్యంలో ఈరోజు జరిగినశిక్షణ శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. సుమారు 300 మంది వైద్యులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి హాజరయ్యారు.

ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎస్ చంద్రశేఖర రాజు బాలకృష్ణ, సోమశేఖర్ ప్రకృతి పరిరక్షణలో భాగంగా ప్రతి సాంప్రదాయ వైద్యులు కార్యకర్తలుగా కొనసాగాలని, జీవవైవిద్యాన్ని పరిరక్షించాలని మాట్లాడారు, మరియు రిటైర్డ్ ప్రొఫెసర్ హరి రామమూర్తిటిడియుబెంగళూరు, అరుముగ పాండ్యన్ తమిళనాడు ఉపన్యాసం చేశారు .

పూర్వం నుంచి అనేక ప్రాంతాల్లో గ్రామీణ ప్రాంతాల్లో సాంప్రదాయ వైద్యులు తమ వైద్య సేవలను ఎంతో మానవతా విలువలతో అరుదైన వనమూలికలతో వైద్యం చేస్తూ సమాజానికి ఎంతో మేలు చేస్తున్నారు. అంతేకాకుండా జీవ వైవిధ్యాన్ని కాపాడే విధంగా మూలికలని, మొక్కల్ని పెంచుతూ, వినియోగిస్తూ ప్రకృతికి కూడా పారంపర్య వైద్యులు




ఎంతో మేలు చేస్తున్నట్టు ముఖ్య అతిథులు ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఇంకా ఈ సందర్భంగా స్థానిక సాంప్రదాయ వైద్యుల్ని గుర్తించాలని, వారికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందాలని, అధికారులు పారంపర్య వైద్య సంఘం తరఫున అధ్యక్షులు యాత్రి మహా రుషి, ప్రధానకార్యదర్శి ఆరూరి బాల నరసయ్య ఉపాధ్యక్షులు శ్రీరామంచి శ్రీనివాస్ శ్రీ ఐత రాజయ్య , కోశాధికారి శ్రీమతి తొవిటి దుర్గారాణి భాను ప్రసాద్, పండిట్ శ్రీనివాస్ శ్రీశైలం నుండి వచ్చిన భవాని స్వామి పత్రికాముఖంగా ప్రభుత్వానికి విన్నవించారు, ఈ శిబిరంలో దాదాపు 100 మొక్కలకు పైగా ప్రదర్శన ద్వారా ఇంకా లైవ్ మొక్కలని కూడా ప్రదర్శించారు వాటి ఔషధ విలువలను ప్రత్యేకంగా వచ్చిన వైద్యులందరికీ ఎంతో శ్రద్ధగా వివరించారు.




అంతరించిపోతున్న అరుదైన వనమూలికలను పరిరక్షించాలని మొక్కలు గుర్తింపు కార్యక్రమాన్ని చేపట్టా మని చెప్పారు మూడు రోజుల శిక్షణ శిబిరంలోరెండవ రోజు అద్భుతంగా కొనసాగుతోంది .అంతా ఉత్సాహంగా అనేక ప్రాంతాల నుంచి వచ్చిన సాంప్రదాయ వైద్యులు తమ అనుభవాలను పంచుకుంటూ ఇతర వైద్యులు చెప్పిన అనుభవాన్ని నేర్చుకుంటూ ఎంతో ఉత్సాహంగా కనిపించారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి పారంపర్య వైద్య మహాసంఘాన్నియాదగిరిగుట్టశ్రీలక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో జరగడం ఆనందంగా ఉంది అని వచ్చిన వైద్యులంతా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు

ఈ కార్యక్రమం చివరగా ఇంకా ఒక రోజు ఇంతకన్నా రెట్టింపు ఉత్సాహంతో జరపనున్నట్లు నిర్వాహకులు చెప్పారు.

# తెలంగాణ మాదిగ హక్కుల దండోరాలి హలో మాదిగ చలో ఢిల్లీSC వర్గీకరణ సాధనకై

ఖానాపూర్ నియోజకవర్గం
(జనసముద్రం న్యూస్) జూలై 30

ఆగస్టు 9.10.న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగే తెలంగాణ మాదిగ హక్కుల దండోరా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొండి కత్తి లింగన్న మాదిగ ఆదేశాలమేరకుచలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలని ఈరోజు జన్నారం పట్టణంలో చలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరించడం జరిగింది, అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండుకూరి రాజు దళిత రత్న అవార్డు గ్రహీత మాదిగ, మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్రం వచ్చిన్న రోజు నుండి నేటి వరకు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, అవకాశాలలో మాదిగలకు న్యాయం జరగలేదని, ఎంతోమంది నాయకుల జీవితాలను త్యాగం చేసి, ప్రాణాలు సైతం లెక్కచేయకుండా వీరత్వం పొందిన మాదిగ అమరవీరుల సాక్షిగా 30 సంవత్సరాలుగా రాజ్యాంగబద్ధంగా ఎస్సీ వర్గీకరణ కోసం సుదీర్ఘంగా ఉద్యమాలు నిర్వహిస్తున్నాం అప్పట్లో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ మాదిగలపై చవితి తల్లి ప్రేమ చూపిస్తున్నాయని



ఆవేదన వ్యక్తం చేశారు, ఎస్సీ ఏ బి సి డి వర్గీకరనే జరగకపోతే దళిత జాతిలో ఉన్న కొన్ని ఉపకులాలు దేశంలో అంతరించిపోయే అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు, బిజెపి పార్టీకి మాదిగ , మాదిగ ఉపకులాల పైన ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా, ప్రస్తుతం నడుస్తున్న పార్లమెంట్ సమావేశంలో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు, దేశంలో ఉన్నటువంటి అనేక సమస్యల పైన సుప్రీంకోర్టులో కేసులు ఉన్నప్పటికీ వాటన్నిటిని బిజెపి ప్రభుత్వం సామరస్యంగా పరిష్కరించడం జరిగింది, అలాంటప్పుడు ఒక చిన్న అంశమైన ఏబిసిడివర్గీకరణబిల్లునుపార్లమెంట్లోప్రవేశపెట్టడానికి ఎందుకు వెనుకడుగు వేస్తుందో దేశంలో వెనుకబడిన దళిత జాతి ప్రజలకు బిజెపి పార్టీ సమాధానం చెప్పాలని అన్నారు, దక్షణాది రాష్ట్రాల ప్రజలతో హైదరాబాదులో లక్షలాదిమంది మాదిగల తో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు సభలు నిర్వహించి వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి, కనీసం పార్లమెంట్లో వర్గీకరణ ఉసేతకపోవడం చాలా దురదృష్టకరమని అన్నారు,కేంద్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగా తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఫౌండర్ మర్మంగుల మల్లేష్ మాదిగ జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని అన్నారు,

ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపెల్లి రాజలింగం,ఖనాపూర్ ఇన్చార్జి కె.ప్రశాంత్, మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కొండుకూరి ప్రభుదాస్,మండల నాయకులు జంగం రవి మాజీ ఉపసర్పంచ్. ముల్కాల రమేష్, దుమల్ల ఎల్లయ్య. మామిడిపల్లి అశోక్. మైలారపు దుర్గేష్ . జిలకర గంగన్న . శ్రీపెల్లి రామ్. కుంటాల దుబ్బయ్య . తదితరులు పాల్గొన్నారు

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ కుల,జన గణన స్థానిక సంస్థలలో రిజర్వేషన్ పెంపుపై రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం

జనసముద్రం న్యూస్ దేవరకొండ జులై :30

దేవరకొండ పట్టణంలోని స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల సంఘంభవనంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ కుల,జన గణన – స్థానిక సంస్థలలో రిజర్వేషన్ పెంపుపై రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... బీసీలను కులాల వారిగా లెక్కించి సంఖ్యను చెప్పకుండా రాజకీయ,సామాజిక, ఆర్థిక రంగాలలో ఎదగకుండా తొక్కి వేస్తున్నారని బిసిలకు చట్టసభలో రిజర్వేషన్లు లేకపోవడం ఎలక్షన్ ముందు అధికారంలోకి రావడానికి బీసీల ఓట్ల కోసం రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పిస్తామని,కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో కామారెడ్డి బహిరంగ సభలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తమ పార్టీ అధికారంలోకి వస్తే స్థానిక సంస్థల్లో 42%



రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పారు. అధినాయకుడు రాహుల్ గాంధీ అనేక సందర్భాల్లో బిసిలకు అన్యాయం జరుగుతుందివారికి న్యాయం చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మేనిఫెస్టోలో 42% రిజర్వేషన్లపై సవితి తల్లి పై ప్రేమ చూపినట్టే చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇది సరైన పద్ధతి కాదు 42% రిజర్వేషన్ కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికల జరపాలని లేనట్లయితే ప్రజా కోర్టులో చూసుకుంటామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఏకుల రాజారావు, బి ఆర్ పి అధ్యక్షులు రామావత్ లాలు నాయక్, బిజెపి నాయకులు నక్క వెంకటేష్ యాదవ్,టిడిపి నాయకులు వసుకుల కృష్ణయ్య, సిపిఐ నాయకులు జ్యోతి బస్ నేత, ఆంజనేయులు, కొండా లలిత,చొల్లేటి భాస్కరాచారి,అంకం చంద్రమౌళి నేత , పగిడిమర్రి సత్యమూర్తి నేత, గాజుల మురళి నేత, రాచమల్ల నాగయ్య ముదిరాజ్, కూరెల్ల కృష్ణ చారి, చేరిపల్లి విజయలక్ష్మి,మునిని సత్యం నేత , గౌరోజు బ్రహ్మచారి, కూరెళ్ళ రామకృష్ణ చారి, జిల్లా రాములు, మేజర్ సంఘం నాయకులు వెంకటయ్య, పూసల సంఘం అధ్యక్షులు రఘు, వడ్డెర సంఘం అధ్యక్షులు ఇరగదిండ్ల కృష్ణ,వనం బుచ్చయ్య నేత,మునిని వీరయ్య నేత,వనం శ్రీను నేత,ఏరువా కృష్ణ నేత , కర్నాటి సత్యనారాయణ నేత తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉద్యోగులకు డిప్యూటీషన్ లను కల్పించకూడదు లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ డిమాండ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూలై 30

భూక్య బాలాజీ నాయక్ జిల్లా ఉపాధ్యక్షుడు లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ను కలిసి

**వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ**

మహబూబాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయంలో దాదాపుగా 10 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉద్యోగులు ఆశ్రమ పాఠశాలల ద్వారా హాస్టల్ ల ద్వారా పేద పిల్లల నోరు కొట్టి డిడి మరియు జిల్లా కార్యాలయంలో పనిచేసే డిడి అనుచరుడైన ఒక ఉద్యోగి అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు. అందువలన వారిని ట్రాన్స్ఫర్ చేయడం జరిగింది. కానీ అవినీతి,



అక్రమాలకుపాల్పడ్డ ఉద్యోగులు జిల్లా కార్యాలయాన్ని వదిలిపెట్టడాన్ని వారి మనసు ఒప్పుకోవడం లేదు. ఇంకా అవినీతి, అక్రమాలకు పాల్పడి కావాల్సినంత దోచుకోవచ్చు అనే ఆలోచనతో డిప్యూటేషన్ ల పేరుతో అదే జిల్లా కార్యాలయంలోఉద్యోగం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కావున పేద పిల్లల కడుపు కొట్టి సంపాదించిన అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ ఉద్యోగులకు డిప్యూటేషన్ లు కల్పించకుండావారికిఎక్కడైతేట్రాన్స్ఫర్ అయిందో అక్కడికే వెళ్లి ఉద్యోగం చేసే విధంగా కలెక్టర్ చర్యలు తీసుకొని జిల్లా గిరిజన అభివృద్ధి సంక్షేమశాఖకార్యాలయాన్నికాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ రాంబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# అనతి కాలంలోనే ప్రధాన మరియు సెషన్స్ కోర్టు సంచలన తీర్పులు

## గంజాయి కేసులో ఇద్దరు నిందితులకు ఇరవై సంవత్సరాల జైలు శిక్ష



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూలై 30
ఒకేసారి నిందితులకు రెండు లక్షల రూపాయల జరిమాన,జరిమాన కట్టని యెడల అదనంగా మరో ఆరు నెలల జైలు శిక్ష విధించిన ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్...
జిల్లా చరిత్రలో అనతి కాలంలోనే జిల్లాలో సంచలన తీర్పులు వెలువరిస్తున్న ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్.......
వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండల కేంద్రంలో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో లింగాల నుండి డోర్నకల్ వైపు వస్తున్న ట్రాక్టర్ ఆపి తనికి చేస్తుండగా డ్రైవర్ పక్కన కూర్చున్న వ్యక్తి,పారిపోవడానికి ప్రయత్నించిన వారిని పట్టుకొని విచారించగా ట్రాక్టర్ వెనుక భాగంలో తొట్టి కింద అమర్చిన 150 గంజాయి ప్యాకెట్లు సుమారు (300 కేజీల గంజాయి వాటి వెలువ 30 లక్షలు)స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని డోర్నకల్ పోలీసులు పరిశీలించిన పిదప (ఎఫ్ఐఆర్ నెంబరు :66/2022) ఎండి పి ఎస్ కేసు నమోదు చేసి కోర్టులోఛార్జ్ షీట్ దాఖలు చేయగా మహబూబాబాద్ జిల్లా కోర్టు విచారణ అనంతరం మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి,తండ ధర్మారం తండాకు చెందిన బానోత్ కిరణ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెం కు చెందిన బాధవత్ సూర్య అనే ఇద్దరు నిందితులకు ఇరవై సంవత్సరాల జైలు శిక్ష రెండు లక్షల రూపాయల జరిమాన,జరిమాన కట్టని యెడల అదనంగా మరో ఆరు నెలల జైలు శిక్ష విధించిన ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్.శిక్ష విధించినట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలుక మారి వెంకటేశ్వర్లు,కోర్టు సంబంధిత అధికారులు తెలిపారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## సిఐటియు మండల కన్వీనర్ బైరం దయానంద్



దామరచర్ల మండలం.జులై 30.
(జనసముద్రం న్యూస్):
గ్రామపంచాయతీ కార్మికుల మరియు ఆశా వర్కర్స్ సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని వెళ్లకుండా గ్రామపంచాయతీ యూనియన్ కార్మికులు,సిఐటియు నాయకులు బైరం దయానంద్ మరియు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు అక్కన్నపల్లి సైదులు,ఎండిజహీరుద్దీన్,లావురి పాపనాయక్,ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దేగల మహేశ్వరి,శుద్ధ బోయిన జయమ్మ,జింకల పద్మలను ముందస్తుగా అరెస్టు చేయడం జరిగినది,ఇట్టి సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ బైరం దయానంద్ మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలని ప్రభుత్వం రాకముందు ఒక మాట వచ్చినాక ఒక మాట మాట్లాడుతున్నారని కార్మికుల పట్ల మొండి వైఖరిని వీడాలని డిమాండ్ చేశారు,కార్మికులకు న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అసెంబ్లీకి సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని కి వెళ్తున్న కార్మికులను మార్గ మధ్యలో ఆపడం సరైన పద్ధతి కాదని వారి సమస్యల పరిష్కారం కోసం రాజ్యాంగబద్ధంగా నిరసన చేపట్టటం గా కార్మికుల హక్కుగా భావించి నిరసన వ్యక్తం చేస్తుంటే సిఐటియు నాయకులను కార్మికులను అర్ధరాత్రి వచ్చి నేరస్తుల లాగా దొంగలాగా అన్యాయంగా అరెస్టు చేయడం బాధాకరంగా ఉందని అన్నారు,రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి అరెస్టులకు పాల్పడడం బాధాకరంగా ఉందని ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

# 5 సంవత్సరాలు పూర్తి చేసిన రికరింగ్ డిపాజిట్ బుక్స్ పురోహితులకు

## అందజేసిన రామా వజ్జల రవికుమార్ శర్మ








జులై 30.(జనసముద్రం న్యూస్):
బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.
సంఘ సంక్షేమ పథకంలో భాగంగా భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యులైన పురోహితులకు ఐదు 5సంవత్సరముల కాలపరిమితి నిర్ణయిస్తూ రికరింగ్ డిపాజిట్లు చేయడం జరిగింది.
2024 జూలై నెలతో కాల పరిమితి ముగియడంతో జూలై 30వ తేదీ దశమి జయ వారం అనగా ఈరోజు సంఘ అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ రికరింగ్ డిపాజిట్ బుక్స్ సంఘ సభ్యులకు అందజేశారు.
ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం సంఘ సభ్యులకు ఆర్ .డి .బుక్స్ అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు రవికుమార్ శర్మ ,ఉపాధ్యక్షులు సిరిపురపు. రాజేశ్వర శర్మ , భాస్కరుని. పవన్ కుమార్ శర్మ ,సంఘ ప్రధాన కార్యదర్శి ఆర్. మావుళ్ళయ్య , ప్రచార కార్యదర్శి బి. రామాచార్యులు సంఘ ప్రముఖులు ఇంగువ, రామకృష్ణ శాస్త్రి కలకోట .శ్రీనివాసాచార్యులు, మల్లెల, వెంకట శ్రీనివాస్ శర్మ కంజర్ల ,విజయ్ కుమార్ ,ప్రతా పురం, శ్రీనివాసాచార్యులు కోవ్వూరు .కేదార్నాథ్ ఆర్. వీరభద్ర శర్మ కాకరాల. శ్రీనివాస్ శర్మ ఆర్. వి. శ్రీనివాస్ శర్మ కదంబరి కృష్ణ శర్మ సౌమిత్రి శేషాచార్యులు, మరింగంటి.రాంబాబు, భార్గవాచార్యులు
తదితరులు పాల్గొన్నారు. గత 35 సంవత్సరాలుగా సంఘ అభివృద్ధికి కృషి చేస్తున్న అధ్యక్షులు శ్రీరామా వజ్జల రవికుమార్ శర్మను సంఘ కార్యవర్గాన్ని అభినందిస్తూ సంఘ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# పాడి ఆవులు మరియు గేదెలు పై శిక్షణ మరియు అవగాహన సదస్సు



మంచిర్యాల పతినిది జులై 30.(జనసముద్రం న్యూస్):
ఈరోజు మంచిర్యాల జిల్లా జన్నారం పట్టణం లోని (డి ఆర్ డి ఓ) గారి ఆదేశానుసారం వసుందర మండల సమైక్య కార్యాలయం లో ఇందిరా మహిళ శక్తి పై పాడి ఆవులు గేదెలు సంబంధించిన శిక్షణ మరియు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈరోజు అవగాహన సదస్సులో స్థానిక వెటర్నరీ డాక్టర్ శ్రీకాంత్ గారిచే మండలం లోని 32 మందికి శిక్షణ ఇవ్వడం జరిగింది e శిక్షణలో భాగంగా లబ్ధి దారులకు పలు సూచనలు డాక్టర్ గారు ఇవ్వడం జరిగింది ముఖ్యంగా 1,జాతుల రకాలు 2 మెలి జాతి ఎంపిక 3 పశుగ్రాసం 4 పునరుత్పత్తి 5 మెళుకువలు 6 వ్యాధుల రకాలు అంశాలపై అవగాహన కల్పించారు
ఈ కార్యక్రమం లో స్థానిక APM ch బుచ్చన్న c c luలబ్ధి దారులు పాల్గొన్నారు

## బీబీనగర్ లో గ్రామ పంచాయతీ కార్మికుల ముందస్తు అరెస్ట్



యాదాద్రి భువనగిరి జిల్లా
జూలై30,భువనగిరినియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్:–
గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఛలో హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాకు అనుమతి లేదని జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేపట్టారు.బీబీనగర్ మండలం సిఐటియు జిల్లా నాయకులు గాడి శ్రీనివాస్,గ్రామపంచాయతీ వర్కర్స్& హెల్పర్స్ యూనియన్ బీబీనగర్ మండల అధ్యక్షుడు పొట్ట మైసయ్యను తెల్లవారుజామున పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా రుణమాఫీ తో రైతులకు ఆర్థిక స్వేచ్ఛ - గోడిశాల రామనాథం



జనసముద్రం న్యూస్, పినపాక ,జూలై 30.
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండవ విడతలో భాగంగా లక్షన్నర రూపాయల వరకు పంట రుణమాఫీ చేయడం పట్ల, పినపాక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథం కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం బయ్యారం క్రాస్ రోడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణమాఫీ చేస్తామని చెప్పి మాయమాటలతో నమ్మబలికి, రైతులను నట్టేట ముంచిన కేసీఆర్, కేటీఆర్ హరీష్ రావు ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని ప్రజల్లో తిరుగుతారని ఎద్దేవా చేశారు. ఎన్నికల హామీల్లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆగస్టు 15లోగా పూర్తి రుణమాఫీ చేసి రైతులకు పూర్తి స్వేచ్ఛను కల్పిస్తుందన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న హరీష్ రావు, ఆగస్టు 15 తారీకు రాజీనామా పత్రంతో సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. లేకుంటే ప్రజల్లో ఒక తోలుబొమ్మలా, జోకర్లా హరీష్ రావ్ మిగిలిపోతాడని అన్నారు. రానున్న జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేస్తారని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జక్క వెంకటేశ్వర్లు, ముస్లిం మైనారిటీ పినపాక నియోజకవర్గం అధ్యక్షులు బసీరుద్దీన్, దుగినేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పోకల కేశార్జున రావ్,మండల మైనారిటీ అధ్యక్షులు మదర్ సాహెబ్ లు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా నామినేషన్ వేసిన వల్లకాటి రాజకుమార

## ఈ కార్యక్రమానికి హాజరైన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ జులై 30
హైదరాబాద్ మహానగరంలో స్థానిక కర్నాటి గార్డెన్స్ నుండి ర్యాలీగా వెళ్లి వల్లకాటి రాజకుమార్ రాష్ట్ర అధ్యక్ష పదవి నామినేషన్ వేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి 33 జిల్లా అధ్యక్షులు పద్మశాలి సంఘ అధ్యక్షులు పాల్గొన్నారు
అదేవిధంగా మహా జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న ప్రధాన కార్యదర్శి అలవాల రామకృష్ణ కోశాధికారి పెండింగ్ రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు పట్టాభి లక్ష్మయ్య మరియు మహబూబాబాద్ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు దొంత పురుషోత్తం జిల్లా మరియు పోప కమిటీ సభ్యులు వేముల రవీందర్ పాత్రికేయుల సంఘం జిల్లా అధ్యక్షులు రవికుమార్ మరియు తొర్రూరు మండల అధ్యక్షులు కోట వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి కస్తూరి పులేందరు ఉపాధ్యక్షుడు బుర్ర పరమేష్ తొర్రూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుండా వెంకటేశ్వర్లు మరిపెడ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ చిన్నగూడూరు మండల అధ్యక్షుడు దాసరి నరేందర్ దాసరి శ్రీనివాస్
పాకాల కొత్తగూడా మండల అధ్యక్షుడు రాజన్ బాబు వారి గ్రామ కమిటీ దంతాలపల్లి మండల అధ్యక్షులు వారి ప్రధాన కార్యదర్శి కామ కమిటీ పెద్ద వంగర మండల అధ్యక్షుడు శ్రీనివాస్ నరసింహుల పేట మండల అధ్యక్షులు వారి మండల కమిటీ సభ్యులు మరియు తదితర మండల కార్యవర్గాలు పాల్గొన్నారు

# కోమటి రెడ్డి వెంకట రెడ్డి దిష్టి బొమ్మ దహనం



- కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అహంకరిత వైఖరి నశించాలి
-నల్లగొండ జిల్లాను అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది
-జిల్లాను ఫ్లోరైడ్ రహితంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది,జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి ది
-బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు

జనసముద్రం న్యూస్ దేవరకొండ జులై :30
కోమటిరెడ్డి వెంకటరెడ్డి అహంకరిత వైఖరి నశించాలని బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలో నిన్న అసెంబ్లీలో మాజీ మంత్రివర్యులు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా దేవరకొండ మాజీ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపుమేరకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నల్లగొండ జిల్లాను అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది అని అన్నారు.జిల్లాను ఫ్లోరైడ్ రహితగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది,జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి ది .అని ఆయన గుర్తు చేశారు గత 60 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లాకు ఏమాత్రం అభివృద్ధి చేయలేదని ఆయన తెలిపారు.కేవలం 10 సంవత్సరాల్లో టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లాను అభివృద్ధి పథంలో నడపడం జరిగిందని ఆయన తెలిపారు. మోసపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈరోజు టిఆర్ఎస్ పార్టీ నాయకుల పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని ఆయన అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, యువజన విభాగం పట్టణ అధ్యక్షులు పొట్ట మదు,బిఆర్ఎస్ పార్టీ నాయకులుఖాదర్‌బాబా, సత్తార్,నల్లాగసు సత్యనారాయణ,చంద్రమౌళి, నజీర్, ఆదరపు హరికృష్ణ,సబావత్ నరహరి,బాబా,SK.మైబెల్లి, షేక్‌జామిర్,తరి గోవర్దన్,అందుగుల సైదులు, పెద్దులు, సన్నీ వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని ఐటిఐ కళాశాలపై చర్యలు తీసుకోవాలి.

## పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బోనగిరి మధు డిమాండ్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూలై 30
మహబూబాబాద్ జిల్లా లోని ప్రైవేటు ఐటిఐ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఐటిఐ జిల్లా కన్వీనర్ ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ తిరుపతి రావు కి పిడిఎస్యు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బోనగిరి మధు మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేటు ఐటిఐ కళాశాలలో సరైనటువంటి వసతులు కల్పించకుండా నిబంధనకు విరుద్ధంగా కళాశాల నడుపుతూ పేద మధ్యతరగతి విద్యార్థులే టార్గెట్ గా విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని సరైనటువంటి లాబరేటరీలు చూపించకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి విచ్చలవిడిగా పర్మిషన్ లేకుండా నడుపుతున్నారని కావున తక్షణమే ప్రైవేటు ఐటిఐ కళాశాలపై విచారణ జరిపి వాటి పర్మిషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు....
ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు మాదారపు నాగరాజు జిల్లా కోశాధికారి మునగాల మహేష్ జిల్లా నాయకులు విజయ్ టౌన్ నాయకులు బాలకృష్ణ దిలీప్ పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు న్యూట్రీషన్ కిట్ల పంపిణీ




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూలై 30
క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మదినోత్సవంసందర్భంగాకార్యక్రమం.
మహబూబాబాద్:.లయన్స్‌క్లబ్ఆధ్వర్యంలో మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు న్యూట్రీషన్ కిట్లను పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అదనపు డిస్ట్రిక్ట్ సెక్రటరీ అనుమాల వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ షెఫర్డ్ సికింద్రాబాద్ బాద్యులు డాక్టర్ లయన్ సురేష్, డాక్టర్ లయన్ రెడ్యా నాయక్, సభ్యులు పరకాల రవీందర్ రెడ్డి, జనరల్ ఆస్పత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ బి. జగదీశ్వర్ లు హాజరయ్యారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. విద్యార్థినులు ఫోలిక్ యాసిడ్ లేమి సమస్యలతో రక్త హీనతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మంచి పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి సూచించారు. నిత్యం పాలు, సీజన్ వారిగా లభించే పండ్లు, కూరగాయలు, ఆకు కూరలు, మాంసాహారం తినడం ద్వారా అన్ని సమస్యలను ఎదుర్కొనగలుగుతారని వివరించారు. కంటి సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. మన తల్లి తండ్రుల కన్న కలలు నెరవేరేలా. శ్రద్ధగా చదవాలి. అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి పట్టుదల ప్రతి ఒక్కరిలో పెంపొందాలన్నారు. బాలికలు అన్ని విషయాలపై అవగాహన అవసరం అన్నారు. రక్త, నేత్ర, అవయవ, శరీర దానానికి ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 400 మంది విద్యార్థినులకు న్యూట్రీషన్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీచర్లు కె.గిరిజ, ఈ. శ్రీ వాణీ, కె.వసంత, జి.సునీత, టీ.పద్మావతి, ఎం. వీణా, జి. స్వాతి, రంజాన్ అలి, జి.సంజీవ, ఆర్. విజయ్ కుమార్, మమత, విజయలక్ష్మి, సుచిత్ర, సంధ్యా రాణి తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## విద్యార్థులకు మొక్కల పెంపకం గురించి అవగాహన కల్పిస్తున్న " కేంద్రీయ విద్యాలయం"మిర్యాలగూడ

- ఉపాధ్యాయులు పిల్లలను ప్రోత్సహిస్తున్నందుకు ధన్యవాదములు..
- నా కూతుర్ని చూస్తే గర్వంగా, సంతోషంగా ఉంది...
- 8వ తరగతి విద్యార్థిని బడుగు మోక్ష అమ్మ..



జనసముద్రం న్యూస్, మిర్యాలగూడ, జులై 30 : ఆధునిక పరిజ్ఞాన కాలమందు సృష్టి తో పాటు ఏర్పడిన గాలి, భూమి, నీరు, రోజురోజుకు కాలుష్యంతో పాటు వాటిపరిమాణము తగ్గిపోతున్న తరుణంలోసమాజమందు సాంఘిక జీవన పరిణామము లో మార్పులు కొంతవరకు విద్యార్థుల ద్వారా సాధించాలనే సంకల్పంతో " కేంద్రీయ విద్యాలయం"మిర్యాలగూడఉపాధ్యాయులు విద్యార్థులకు "మొక్కల పెంపకం" పై మక్కువ పెంచి ,వాతావరణ కాలుష్యము తగ్గించి తనకే కాకుండా, ఇతరులకు సైతం సహాయపడవచ్చుఅని ఉత్సాహ పరుస్తూ, చదువుతోపాటు సామాజిక స్పృహ గూర్చి తెలియజేయుట వలన " బడుగు మోక్ష " ఎనిమిదవ తరగతి విద్యార్థిని స్కూల్లో చెప్పిన విషయాన్ని తమ అమ్మగారికి తెలియజేసి, ఆవిడ ద్వారా పండ్లు, కూరగాయలు, అలంకారప్రాయమైన మొక్కలను కొనిపించి తన ఇంటి పైన కుండీలలో పెంచుతూ , ప్రతినిత్యము స్కూల్ నుండి రాగానే రెండు, మూడు గంటలు మొక్కలకు నీళ్లు పోయడం, వాటి బాగోగులు చూస్తూ , వాటి నుండి వచ్చే పండ్లు, కూరగాయలు, పూలను, తీసుకుంటూ తన అమ్మ సహాయంతోమొక్కలను పెంచుటలోచాలా ఆనందపడుతూ , నేటికి నిత్య కార్యక్రమముగా ఎంచుకొని స్వచ్ఛమైన గాలితోఆనందపడుతుందిఇలాంటిఇలాంటి కార్యక్రమంలో కె.విస్కూల్ఉపాధ్యాయులుపిల్లలను ప్రోత్సహిస్తున్నందుకు మోక్షఅమ్మ ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేస్తూ , కూతురిని చూసి గర్వపడుతుందని అన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రుణమాఫీ పై వీడియో కాన్ఫరెన్స్.



జనసముద్రం న్యూస్ ,పినపాక ,జూలై 30. పినపాక మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి 150000/- ల రెండో విడత రుణమాఫీ నిధుల విడుదల పై రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంగళవారం పినపాక రైతు వేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా రుణమాఫీ పట్ల పలువురు రైతులు తమ సమస్యలు, సందేహాలను వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకురాగా నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, ఏ ఈ ఓ లు కొమరం లక్ష్మణ్ రావు, కే రమేశ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల.రామనాథం, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగిరెడ్డి వెంకట రెడ్డి, ఎండి బషీరుద్దీన్, వి. లక్ష్మిరెడ్డి, ముక్కు వెంకటేశ్వర్ రెడ్డి, బండారు సాంబశివరావు, అచ్చా నవీన్, రైతులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకునేందుకే రైతు రుణమాఫీ
## వీడియో కాన్ఫరెన్స్ లో సీఎం రెండో విడత రుణమాఫీ





జన్నారం మండలం రిపోర్టర్
జనసముద్రం న్యూస్ జులై 30
రెండో విడత రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం మధ్యాహ్నం రైతులకు రుణమాఫీ చేశారు. పొనకల్ రైతు వేదికలో రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు నాయకులు వీక్షించారు. రైతులు ఎలాంటి అపోహలు పెట్టుకోకూడదన్నారు. రూ.1నుండి1.5 లక్షల లోపు రుణమాఫీని చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ఏఈవోలు త్రిసంధ్య,అక్రముల్ల,మధుకర్, దివ్య, సాయి, మరియు జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముజాఫర్, కార్యదర్శి మేకల మాణిక్యం, దుర్గం లక్ష్మి నారాయణ, మచ్చ శంకరయ్య, దాముక కరుణాకర్,కంప సుధీర్, దుర్గం గంగాధర్, అబ్దుల్ ముజ్జు మరియు అన్ని గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## దేవరకొండ పెన్షనర్స్ భవన నిర్మాణ నిధికి విరాళం

జనసముద్రం న్యూస్ దేవరకొండ జులై :30
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండలో శ్రీమతి కేతావత్ ధనమ్మ -శక్రునాయక్ రిటైర్డ్సభ్యత్వంపొందిభవననిర్మాణనిధికి రూపాయలు 10,116చందాఅందజేయుటకుసమ్మతించారు.
ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శి తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి వారికి ధన్యవాదములు తెలిపినారు. భవనం పూర్తి చేయుటకు దాతల సహకారం విలువ కట్టలేనిధి,మా పెన్షనర్స్ కార్యక్రమాల నిర్వహణలోదాతల సహకారం మరువలేము. దాత మాట్లాడుతూ దేవరకొండ సంఘ బాధ్యుల సహకారం మరువలేము అన్నారు.
ఈ కార్యక్రమంలో కోశాధికారి పంగునూరు లింగయ్య,




కార్యనిర్వాహక కార్యదర్శి మహ్మద్ యూసుఫ్ షరీఫ్, ప్రచార కార్యదర్శి పగిడిమర్రి సత్యమూర్తి, ఆడిటర్ వనం బుచ్చయ్య, కార్యవర్గం సభ్యులు జంపాల యాదగిరి, ముసిని వీరయ్య,జంపాల దయానందం పాలుగోన్నారు.

## యునైటెడ్ ఫోరంఫర్ ఆర్.టి.ఐ హుజరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ గా రావుల రాజేశం ఎన్నిక



జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్ జూలై 30
ప్రముఖ కవి రచయిత సామాజికవేత్త రావుల రాజేశంని యునైటెడ్ ఫోరం హుజూరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ గా నియమించారు.
సమాచార చట్టం(రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్) భారతీయుడి రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని యునైటెడ్ ఫోరంఫర్ ఆర్.టి.ఐ కాంపెయిన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాధ్యులు గూడూరి స్వామి రెడ్డి (లోక్ సత్తా)ఉమ్మడి జిల్లా ప్రచార కార్యదర్శి తులసి లక్ష్మణమూర్తి అన్నారు.
యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్.టి.ఐ కాంపెయిన్ తెలంగాణ కన్వీనర్ ఆదేశాల మేరకు హుజురాబాద్ కమిటీ ఎన్నికలు మంగళవారం రోజు జరిగాయి. జమ్మికుంట చాణక్య డిగ్రీ కళాశాలలో జరిగిన ఈసమావేశంలో హుజురాబాద్ నియోజకవర్గం కన్వీనర్ గా రావుల రాజేశం ను,జమ్మికుంట మండల కన్వీనర్ పోరండ్ల శ్రీనివాస్,కోకన్వీనర్ చందా మహేందర్ ను,ఇళ్ళందకుంట మండల కన్వీనర్ మూల శ్రీనివాస్ ను నియమించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాధ్యులు గూడూరి స్వామి రెడ్డి (లోక్ సత్తా)ఉమ్మడి జిల్లా ప్రచార కార్యదర్శి తులసి లక్ష్మణమూర్తి వీరికి నియామక పత్రాలు అందజేశారు. ముఖ్యఅతిథిగా భూపాలపల్లి జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు కమిటి సభ్యులు ఎలకంటి రమణాచారి, నరిగే రవీందర్,ఎం.డి రఫీ,గూడూరి జనార్ధన్ రెడ్డి.

## ఆపదలో ఉన్నవారికి తక్షణమే స్పందన లభించేది డయల్ 100 తో మాత్రమే
## మహబూబాబాద్ జిల్లా బ్లూ కోల్ట్స్ పెట్రోకార్స్ ఘటన స్థలానికి సూపర్ మాన్ ల చేరుకోవాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూలై 30
మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లో బ్లూ కోల్ట్స్ పెట్రోకార్స్ సిబ్బంది డయాల్ 100 పై యొక్క పని తీరు పై ఆయా పోలీస్ స్టేషన్ అధికారులు సమీక్ష నిర్వహించడం జరిగింది.
ప్రతి పోలీస్ స్టేషన్ కి డయల్ 100, 112 ద్వారా వచ్చిన కాల్స్ కి బ్లూ కోల్ట్ సిబ్బంది వీలైనంత త్వరగా స్పందించి, ఘటన స్థలాన్ని చేరుకోవడం ద్వారా నేరం యొక్క తీవ్రతను వీలైనంతవరకు తగ్గించడం . డయల్ 100 ద్వారా వచ్చిన కాల్స్ కి సత్వరమే




స్పందించి, చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది అని, ఆపదలో ఉన్న బాధితులు పోలీసుల సహాయం కోసం డయల్ -100 కి ఫోన్ చేస్తారని, దీని ద్వారా పోలీసులపై ప్రజలలో నమ్మకం పెరుగుతుందని. బ్లూ కోల్ట్ మరియు పెట్రో కార్ సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహించాలని . అదేవిధంగా ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు.
సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని, అత్యాశకు పోయి అనవసర లింకు లను ఓపెన్ చేయకూడదని, ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని సూచించారు.సైబర్ నేరాలకు గురైనట్లైతే, వెంటనే 1930 కు కాల్ చేసి గాని, సైబర్ క్రైమ్ పోర్టల్ నందు గాని ఫిర్యాదు చేయాలని అధికారులు సిబ్బందితో చర్చించడం జరిగింది.

## అపరిచిత వ్యక్తులతో జాగ్రత్త బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి

జనసముద్రం న్యూస్
కొయ్యలగూడెం మండల రిపోర్టర్, జూలై 30,
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతున్న విత్తనాల రాజు, అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తతో వ్యవహరించాలి అని జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విత్తనాల రాజు పేర్కొన్నారు. మంగళవారం మండల అరిషత్ కార్యాలయంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా న్యాయవిజ్ఞాన సదస్సుకి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అధ్యక్షత వహించారు. మానవ అక్రమ




రవాణాలో ఎక్కువగా పిల్లలను వారి తల్లిదండ్రులు నష్టపోతున్నారని అన్నారు. ప్రతితల్లిదండ్రులు పిల్లలకు అవగాహన కల్పించేలా అంగన్వాడీ సిబ్బంది కృషి చేయాలని కోరారు. అక్రమ రవాణాలో ఆసియాలోనే భారతదేశం ముందు వరుసలో ఉంది అన్నారు. ముఖ్యంగా యుక్త వయసు వచ్చిన బాలికలు నమ్మి మోసపోకుండా ఎప్పటికప్పుడు అక్రమ రవాణా క్రైమ్ రేట్ ను తెలుసుకుంటూ ఉండాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని బాగా అవగాహన చేసుకోవాలి అని తమపై జరిగే దాడులు అఘాయిత్యాల వివరాలు వెంటనే తల్లితండ్రులకు, సంబంధిత అధికారులకు తెలియజేయాలి అన్నారు. బార్ అసోసియేషన్ సభ్యులు మేకల రామ్మోహన్ రావు, బండారు లతాకుమారి,పిల్లి పెద్దిరాజు, బొడ్డు వాసు, ఐసిడిఎస్ పిఓ యుఎన్ స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే కోడూరు ప్రజలుకు... డాక్టర్ బ్రహ్మకుమారితో.??
## ఇంకా ఎన్ని రోజులు ఈ అగసాట్లు కలెక్టర్ గారు..!!

- ఈ డాక్టర్ మీద ఎన్ని తూర్లు న్యూస్ వచ్చినా... పట్టిపట్టనిటు వ్యవహరిస్తున్న డి ఎం హెచ్ ఓ...
- గవర్నమెంట్ హాస్పిటల్ లో వైద్యం కి సరిపడే వసతులు లేవు.. అంటున్న నర్సులు..
- డాక్టర్ బ్రహ్మకుమారి(S B K) ప్రైవేట్ హాస్పిటల్ కి ప్రోత్సహిస్తున్న గవర్నమెంట్ హాస్పిటల్ హెడ్ నర్సులు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
రిపోర్టర్ జూలై 30 జనసముద్రం న్యూస్
అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో మొత్తం జిల్లాకు ప్రముఖమైన ఆర్థిక వనరులు సమకూర్చే ఒక ప్రధాన నియోజకవర్గం. ఈ రైల్వే కోడూర్ గత ఎలక్షన్లో ప్రత్యక్షంగా ఐదు మండలాలు నుండి నియోజకవర్గ మొత్తం 1,80,000 మంది ఓటర్లు పాల్గొన్న అతి పెద్ద నియోజకవర్గం. అలాంటి నియోజకవర్గానికి ప్రాణాపాయ పరిస్థితి వస్తే చూపించుకోవడానికి ఒక సక్రమమైన ప్రభుత్వ ఆసుపత్రి లేక ఎన్నో ఏళ్ల నుండి ప్రజలు ఏపీ గవర్నమెంట్ ని మొరపెట్టుకుంటున్న.. గత నాయకులు నిమ్మకు నీరు ఎత్త నట్టు ఉండడంవల్ల కొన్ని వేల మంది వైద్యం అందక గతంలో మరణించారు. నేడు ప్రభుత్వాలు మారిన పై అధికారులు అండదండలతో ఒక ప్రభుత్వ డాక్టర్ బ్రహ్మకుమారి తమ విధులు నిర్వాహర్తించాల్సింది పోయి తన ప్రైవేట్ క్లినిక్ లో కూర్చుని ప్రజలకు అందుబాటులో లేక వచ్చిన రోగులను అక్కడి స్టాఫ్ ద్వారా తన హాస్పిటల్ కు పంపించుకుంటూ.. లక్షలులో ప్రజల నుండి దోచుకుంటూ.. చేస్తున్న అన్యాయాన్ని అధికారులు చూసి కూడా సైలెంట్ అవ్వడానికి గల కారణాలు ఏంటో ప్రజలు ప్రశ్నిస్తున్నారు...?? అదేవిధంగా ఎంతో గొప్పగా కట్టిన ప్రభుత్వ ఆసుపత్రి (10 కోట్ల 80 లక్షలు) కనీస వసతులు లేక సరిపడా డాక్టర్లు లేక ప్రసూతి చేయించుకోవడానికి 70 కిలోమీటర్లు,, ఊరు దాటిపోతుండడం చాలా దారుణమైన విషయం.




ప్రైవేట్ హాస్పిటల్ కు ప్రసూతి కోసం వెళితే దాదాపు లక్ష రూపాయలు తీసుకుంటుండడం చాలా దారుణ స్థితి దారుణ మైన విషయం.
ఈ విషయంగా సిబ్బందిని అడగ్గా మీరు చాలా ఓవర్ చేస్తున్నారు. అంటూ విలేకరులను బెదిరించడం చాలా దారుణమైన విషయం. డాక్టర్ కు టైం పాస్ ఉద్యోగం లాగా, రికార్డుల్లో ఊరికి ఒక హాస్పిటల్ అనే విధంగా రైల్వే కోడూరులో వైద్యం జరుగుతుంది... ఒక మనిషికి తీవ్ర గాయాలు అయితే తీవ్ర రక్తస్రావం అయితే అతన్ని ఒక అర్థగంటలో రక్తం ఆపి బతికించి, పెద్ద ఆస్పత్రికి పంపించే పరిస్థితి రైల్వే కోడూరులో లేదు. కుక్కల కంటే హీనంగా రైల్వేకోడూరులో మరణాలు జరుగుతూ ఉంటాయి. మంగంపేట లారీ బాధితులు నెలలోకనీసం అంటే పదుల సంఖ్యలో యాక్సిడెంట్లు జరుగుతూ ఉంటాయి. మంగంపేట వారు మాత్రం ఆదాయాన్ని రాష్ట్రాలకు తరలించకపోయేది తప్ప రైల్వే కోడూరు ప్రాంతానికి ఇక్కడి ప్రజలకు చేసింది శూన్యం. వలస బతుకులతో చాలీచాలని ఆదయాలతో ప్రాణాలు పోతున్న, ఎందుకు తమ ప్రాణాలు పోతున్నాయి అనే విషయం కూడా వారి దృష్టికి రాకుండానే ప్రజలు ఇక్కడ మరణిస్తుండడం ఒక చేదు నిజం. డిఎంహెచ్వో గారు రైల్వే కోడూరు హాస్పిటల్లో ఎన్నిసార్లు పరిశీలించి అక్కడి పరిస్థితులు చక్కదిద్దడానికి తీసుకుని చర్యలు ఏంటో ప్రజలకు తెలియజేయాలని ప్రశ్నిస్తున్నారు. డాక్టర్ బ్రహ్మకుమారి మీద ఎన్నో తూర్లు వార్తల్లో వచ్చిన ఆమెను సస్పెండ్ చేయకుండా ఈ రైల్వేకోడూరులోని గవర్నమెంట్ హాస్పిటల్ కి పర్మినెంట్ చేయడం ఏంటిఅంటూ విశ్లేషకులు గుసగుసలు పడుతున్నారు మరియు ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ డాక్టర్లు ప్రభుత్వ వైద్య సిబ్బంది ప్రభుత్వం దగ్గర తీసుకునే జీతాలకు న్యాయం చేసి వారికి వైద్యం చేయాలి, తప్ప తమ ప్రైవేట్ క్లినిక్స్ డెవలప్ చేసుకోవడం కోసం, గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చిన పేషెంట్స్ ను తన క్లినిక్ ఎస్ బి కె ఆసుపత్రికి (బ్రహ్మకుమారి హాస్పిటల్) తరలించడం చాలా దారుణమైన విషయం. మరియు మొత్తం ఆసుపత్రి ఇన్చార్జిగా ఆమె ఉండటం మరీ దారుణమైన విషయం. ఎన్నో సంవత్సరాల నుండి తన హస్తవాటం చూపిస్తున్నప్పటికీ రాజకీయ నాయకులు మరియు ప్రభుత్వం, పై అధికారులు, నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం చాలా అనుమానాలకు దారితీస్తుంది. కలెక్టర్ వారు ఇటువంటి డాక్టర్ల మీద త్వరలో చర్యలు తీసుకుని అటువంటి వాటికి ప్రోత్సహిస్తున్న నర్సులు మీద కూడా చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని పేషెంట్లు కోరడమే పోరాడమైనది అంతేకాక వెంటనే స్పందించి రైల్వే కోడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి మరియు సిజేరియన్ డిపార్ట్మెంట్ త్వరగా అందుబాటులోకి తెచ్చి ప్రజల ప్రాణాలను కాపాడాల్సిందిగా కోరడమైనది...
రైల్వే కోడూర్ గవర్నమెంట్ హాస్పిటల్ పైన ఎంక్వైరీ వేయాల్సిందిగా కలెక్టర్ వారిని మరియు హెల్త్ మినిస్టర్ ని కోరుతున్నా రైల్వే కోడూరు ప్రజలు మరియు విశ్లేషకులు..

## పాఠశాలలు సమస్యలు పరిష్కారం చేస్తా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖా మంత్రి బాల వీరాంజనేయస్వామి

జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా ప్రతినిధి జూలై 30
ఆంధ్రప్రదేశ్ ర్రాష్ట రాజధాని ( సచివాలయం - అమరావతి ) లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖా మంత్రి బాల వీరాంజనేయస్వామి గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి సుబ్బారావు మర్యాద పూర్వకంగ కలవడం జరిగింది సుబ్బారావు మంత్రి 2019 లో వైసీపి ప్రభుత్వం వచ్చాక డా,,బి,ఆర్, అంబేద్కర్ గురుకుల పాఠశాలకు అప్పటి మాజీముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డి సరీగా నిధులివ్వక విద్యార్థులకు భోజన పోషణ సదుపాయాల సరీగా లేక విద్యార్థులు ఆరోగ్య పరంగా అస్తవ్యస్తలకు గురైన దాకలాలు చాలా ఉన్నాయని, ఈ పాఠశాలల ఉపాధ్యాయులకు, సిబ్బందికి సరీగా వేతనాలు నెల



నెలా చెల్లించక చాలా ఇబ్బంది పడ్డారని ఆయనకు వివరించడం జరిగింది , తమరు ఈ పాఠశాలల మీద ప్రత్యేక శ్రద్ధ ప్రహించి ఈ డా,,బి,ఆర్ అంబేద్కర్గురుకులపాఠశాలలకుపూర్వవైభవంతెస్తార ని విద్యార్థుల తల్లి తండ్రులు ఆశీస్తున్నారని ఆయనను కోరడం జరిగింది.
మంత్రి మాట్లాడుతూ త్వరలోనే ఈ గురుకుల పాఠశాలలకు పూర్వవైభవం తెస్తానని మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంచి పేరు తెద్దామని ఆయన అన్నారు

# దుర్వినియోగానికి దండన

జనసముద్రం న్యూస్

ఏలూరు జిల్లా ప్రతినిధి టి రమేష్ జూలై 30

ఏలూరు జిల్లా ద్వారక తిరుమల మండలం, ద్వారకా తిరుమలగ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం విషయంలో వివరాలు

కలెక్టర్ శ్రీయుత వెట్రిసెల్వి తీసుకున్న నిర్ణయాలు

నిధులు దుర్వినియోగం వివరాలు

పంచాయతీ కార్యదర్శి శ్రీ ఎల్. వెంకటేశ్వరరావు : Rs. 1,30,85,013/-

ప్రత్యేక అధికారి అప్పటి ఎంపీడీఓ ప్రస్తుత ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం ఎంపీడీఓ శ్రీ యస్ ఆశీర్వాదం : Rs. 18,73,538/-

సర్పంచ్ శ్రీమతి కె స్వర్ణలత Rs. 53,57,376/-

టోటల్ నిధులు దుర్వినియోగం 2,03,15,927/-

**తీసుకున్న చర్యలు**

1. పంచాయతీ కార్యదర్శి శ్రీ ఎల్ వెంకటేశ్వరరావుని విధులకు నుంచి తప్పించమని శ్రీయుత కమీషనర్ పంచాయతీ రాజ్ & గ్రామీణ అభివృద్ధి, తాడేపల్లి వారికీ కాండక్ట్ రూల్స్ ప్రకారం సిఫారీస్

2. ఎంపీడీఓ మరియు ప్రత్యేక అధికారి శ్రీ యస్ ఆశీర్వాదంపై క్రమశిక్షణ చర్య తీసుకోమని శ్రీయుత కమీషనర్ పంచాయతీ రాజ్ & గ్రామీణ అభివృద్ధి, తాడేపల్లి వారికీ కాండక్ట్ రూల్స్ ప్రకారం సిఫారీస్




3. దుర్వినియోగం అయిన రూ. 5357376/- నిధులు మీ నుంచి ఎందుకు రికవరీ చెయ్యకూడదో సంజాయిషీ అడుగుతు సర్పంచ్ శ్రీమతి కె స్వర్ణలత పంచాయతీ రాజ్ చట్టం 1994, సెక్షన్ 265 ప్రకారం తాఖీదు జారీ

4. రూల్ 42, GO. MS. NO 30, 20.01.1995 ప్రకారం సర్పంచు చెక్ పవర్ ఎందుకు రద్దు చేయకూడదో సంజాయిషీ అడుగుతూ తాఖీదు జారీ

5. 1994 పంచాయతీ రాజ్ చట్టం, సెక్షన్ 249-B(51 ప్రకారం సర్పంచ్ పదవి నుంచి 6 నెలలు పదవి కాలం ఎందుకు రద్దు చేయకూడదు అని సంజాయిషీ కోరుతూ తాఖీదు జారీ చేయడం జరిగింది.

ప్రజల ఆకాంక్ష మేరకు, పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామ పంచాయతీ పాలన జరగాలని, గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం నిబంధనలు మేరకు ఖర్చు చేయవల్సిన నిధులు దుర్వినియోగం చేస్తే తప్పకుండ విచారణ చేసి చర్య తీసుకుంటామని, అలాగే రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం దుర్వినియోగం అయిన నిధులు తిరిగి రాబట్టి గ్రామ పంచాయతీకి జమా చేయించే చర్య కూడా తీసుకోవడం జరుగుతుంది.

# తప్పిపోయిన గిరిజన రైతు కూలీని అప్పగించాలి

## - సిపిఎం,గిరిజన సంఘం. పాచిపెంట మండల శాఖ.

జనసంద్రము న్యూస్. పాచిపెంట మండలం.
తేదీ : 30 జూలై 2024.

ప్రకాశం జిల్లా టంగుటూరు రొయ్యల కంపెనీ వద్ద పనుల కోసం వెళ్లి తప్పిపోయిన బద్నాన చిన్నారావును కుటుంబ సభ్యులకు అప్పగించాలి. కుటుంబ సభ్యులకు చెప్పకుండా,తెలియకుండా చిన్నారావును తీసుకువెళ్లిన శ్రీకాకుళం జిల్లాకు చెందిన కృష్ణ అనే రొయ్యల కంపెనీ గుమస్తా పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

సి.పి.ఎం.పాచిపెంట మండల కేంద్రంలో గిరిజన నిర్వాసిత మత్స్యకారుడు బద్నాన జోగారావు సి.పి.ఎం నాయకులు జన్ని రామయ్య,సి.పి.ఎం జిల్లా కమిటీ సభ్యులు కోరాడ ఈశ్వరరావు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ప్రకాశం జిల్లా టంగుటూరు వద్ద సంధ్య ఆక్వా రొయ్యల కంపెనీ గుమస్తా కృష్ణ అనే వ్యక్తి కోడికాళ్ళవలస గ్రామానికి చెందిన పైల పుష్పారావు అనే గిరిజనుడు సహకారంతో 25 రోజుల క్రిందట ఎరడ్లవలస గ్రామమునుండిబద్నానచిన్నారావును తీసుకువెళ్లారని కుటుంబ సభ్యులకి తెలియకుండా చెప్పకుండా తీసుకువెళ్లిన రెండు రోజులకే రొయ్యల కంపెనీ వద్ద చిన్నారావు తప్పిపోయాడని తెలిసిందని, అప్పటికే చుట్టుపక్క గ్రామాలు వెతికిన దొరకకపోవడంతో



శ్రీకాకుళం జిల్లా నుంచి వచ్చిన వ్యక్తి పైల పుష్పరావు అనే గిరిజనుడు సహకారంతో తీసుకువెళ్లాడని తెలిసి తొలుత పాచిపెంట పోలీస్ స్టేషన్ కి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.ఇక్కడ పోలీసు వారి సలహాతో ప్రకాశం జిల్లా టంగుటూరు వద్ద అక్కడ పోలీస్ స్టేషన్ కూడా తప్పిపోయిన చిన్నారావు ఫోటో ఇచ్చి కంప్లైంట్ ఇవ్వడమనేది జరిగిందని అన్నారు. తప్పిపోయిన మా అన్నయ్య చిన్నారావు మతి స్థిమితం తెప్పించే విధంగా చర్యలు చేపట్టాలని జోగారావు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సి.పి.ఎం జిల్లా కమిటీ సభ్యులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ ఇతర జిల్లాల నుంచి కొంతమంది గుమస్తాలు వచ్చి కమీషన్లు లాభాల కోసం ఎక్కడ ఉన్న అమాయక గిరిజనుని రోజులు చెరువు పనులు కోసం ఇటుక బట్టీలుపనుల కోసం తీసుకువెళ్లి బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారని రొయ్యల కంపెనీకి తీసుకువెళ్లిన కృష్ణ అనే వ్యక్తి చిన్నారావును తీసుకు వెళ్ళడమే కాకుండా గిరిజనుల పట్ల అసభ్యకరంగా మాట్లాడడంకనీసంపట్టించుకోకపోవడం జరిగిందని అతను నెంబర్ ఇచ్చి పోలీస్ స్టేషన్లో పోలీస్ వారితో మాట్లాడించిన బాధ్యతగా మాట్లాడడని సంధ్య ఆక్వా కంపెనీ గుమస్తా కృష్ణపై చర్యలు చేపట్టి చిన్నారావుని వెతికి అప్పగించాలని పోలీస్ వారికి విజ్ఞప్తి చేశారు. జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇటువంటి గుమస్తాల పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కేసును నమోదు చేసి తక్షణమే కఠిన చర్యలు తీసుకొని చిన్న రావును ఆ కుటుంబ సభ్యులకు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. పనులు లేక బతకడం కోసం వెళ్లిన గిరిజనులు పేదలు తీవ్రమైన కష్టాలు పడుతున్నారని వారికి ఎటువంటి రక్షణ భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా పోలీస్ యంత్రాంగం దీనిపై ప్రత్యేకదృష్టి పెట్టి న్యాయం చేయాలని చిన్నారావును వెతికి పెట్టి ఆ కుటుంబానికి అప్పగించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రపంచ గిరిజన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

## తెలంగాణ గిరిజన సంఘం డిమాండ్

దామరచర్ల మండలం.జులై 30.
(జనసముద్రం న్యూస్):

ఐక్యరాజ్యసమితి తీర్మానం ప్రకారం ఆగస్టు 9 న జరుగుతున్న ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ధీరావత్ శ్రీను నాయక్ డిమాండ్ చేశారు,విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ ఆదివాసి గిరిజన తెగల హక్కులను రక్షించడం,స్వయంపాలనజీవనవిధానం,సంస్కృతి,ఆ చార వ్యవహారాలను గౌరవించడం గిరిజనుల అభివృద్ధి,భాషల గుర్తింపు,విద్య,ఆరోగ్యం వంటి లక్ష్యాలను సాధించే దిశగా పాలక ప్రభుత్వాలు కృషిచేయాలనిఐక్యరాజ్యసమితిపిలుపునిచ్చిందన్నారు .ఆగస్టు9 ప్రపంచ హక్కుల దినోత్సవం సందర్భంగా ఆదివాసి గిరిజన తెగలు తమ హక్కుల సాధన కోసం నినదించాలని ఐక్యరాజ్యసమితి 1994 లో చేసిన తీర్మానంలో పేర్కొన్నదని అన్నారు.భారత దేశంతో పాటు 90 దేశాలు ఐక్యరాజ్యసమితి తీర్మానం పై సంతకాలు చేశాయని గుర్తు చేశారు.



అంతటి ప్రాధాన్యత కలిగిన రోజును కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు.ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆగస్టు 9వ తేదీన జరుగుతున్న ప్రపంచ హక్కుల దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించేందుకు ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి గతంలో ఎన్నడూ లేని విధంగా ఆదివాసిగిరిజనతెగలుసవాళ్లనుఎదుర్కొంటున్నాయని అన్నారు.తరతరాలుగా కాపాడుకుంటూ వస్తున్న ఉమ్మడి సామూహిక జీవన విధానం,సంస్కృతి, ఆచారాలు,ఆహారఅలవాట్లపై తీవ్రమైన దాడి జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్పొరేట్ల ప్రయోజనాల కోసం రాజ్యాంగంలోని గిరిజనుల హక్కులు,చట్టాలనుకాలరాస్తోందని ఆరోపించారు.

గిరిజన ప్రాంతాల్లో విలువైన ఖనిజ సంపదను కార్పోరేట్లకు పెట్టబెట్టేందుకు 2023లో నూతన అటవీసంరక్షణ నియమాల చట్టాన్ని తీసుకొచ్చిందని అన్నారు.దీనివలన కోట్లాదిమంది ఆదివాసి గిరిజనులు బలవంతంగా అడవుల నుండి గెంటి వేయబడతారని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై ఈ సందర్భంగా గలమెత్తాలని పిలుపునిచ్చారు.ఆగస్టు 9 ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని లేకపోతే ప్రత్యక్ష పోరాటాలకు పూనుకుంటామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో లావూరు హుస్సేన్ నాయక్,ధీరావత్ రాజు నాయక్,రమేష్ నాయక్,స్టాలిన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తుపదార్థాలపై పిల్లలలో అవగాహన కార్యక్రమం.

జూలై 30 (జనసముద్రంన్యూస్ చింతపల్లి).:

చింతపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ నందు మంగళవారం రోజు నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, "మిషన్ పరివర్తన్" కార్యక్రమంలో లో భాగంగా మాదక ద్రవ్యాలు/గంజాయి తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు, వాటి దుష్పరిణామాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చింతపల్లి ఎస్సై బి యాదయ్య తెలియజేశారు.

అలాగే తల్లితండ్రుల తమ పిల్లలు ఏం చేస్తున్నారు ? ఎక్కడ తిరుగుతున్నారనే విషయాలపై శ్రద్ధ



చూపాలి మరియు పిల్లలు మత్తుకు బానిస కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని కోరుతున్నాము. అలాగే మండల పరిధిలో ఎవరైనా గంజాయి తీసుకున్నట్లు మా దృష్టికి వస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ బి యాదయ్య తెలియజేశారు

# ఆలయాలలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

జనసముద్రం న్యూస్,

కొయ్యలగూడెం మండల రిపోర్టర్, జూలై 30,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండల కొయ్యలగూడెం గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో గులాబీ పుష్పాలతో పూజించిన దృశ్యం

ఆషాడ మాసం మంగళవారం పలు కార్తికేయుని ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృత్తికా నక్షత్రం స్వామివారి జన్మ నక్షత్రం కావడంతో బయన గూడెం శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు కొత్తలంక శివ సత్యనారాయణ చార్యులు, ప్రసాదాచార్యుల పర్యవేక్షణలో కార్యక్రమాలు జరిగాయి. వెయ్యి మందికి పైగా భక్తులు సామూహిక పూజలలో పాల్గొన్నారు. కాటంరెడ్డి సూర్యనారాయణ, కంభంపాటి లక్ష్మణరావు, మేకల సత్తిబాబు, బాలం సత్యనారాయణ, కంభంపాటి బాలకృష్ణ, బవిరిశెట్టి సత్తిపండు, ల సౌజన్యంతో వెయ్యిమందికి పైగా భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. వైస్ ఎంపీపీ తుమ్మలపల్లి గంగరాజు, సర్పంచ్ లింగిశెట్టి అనంతలక్ష్మి, ఉప సర్పంచ్ కోరుకొండ లలిత పర్యవేక్షించారు. అదేవిధంగా కొయ్యలగూడెం టెంపుల్స్ సెంటర్లోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు గుడిపూడి శేషాచార్యుల ఆధ్వర్యంలో ఇరవై ఐదు కేజీలకు పైగా



గులాబీలతో అర్చన కార్యక్రమం నిర్వహించారు. దిప్పయలపాడు, కన్నాపురం,రాజవరం ఆలయాలలో షణ్ముఖ జన్మ నక్షత్ర పూజలు ఘనంగా నిర్వహించారు.

# విత్తనాల షాపులను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు



జనసముద్రం న్యూస్ (దొనకొండ ప్రతినిధి)

స్థానిక దొనకొండలో నాలుగు విత్తనాల షాపులను జిల్లా అంతర్గత తనిఖీ అధికారి ఎర్రగొండపాలెం సహాయక వ్యవసాయ సంచారకులు శ్రీమతి కె. నీరజ అకస్మాత్తుకంగా తనిఖీ చేశారు నీరజ మాట్లాడుతూ పురుగుల మందులు మరియు ఎరువులు చట్టాలకు లోబడి వ్యాపారం చేసుకోవాలని ఎక్కువ రేట్లు అమ్మకూడదని అలా విత్తనాలు గాని ఎరువులు అమ్మినఎడల సంబంధిత లైసెన్స్ రద్దు చేస్తామని నీరజ తెలియజేశారు రైతులు అవసరాన్ని ఆసరాగా చేసుకుని విత్తనాలని అధిక రేట్లకి అమ్మకూడదురైతులు అడిగిన అడగకపోయినా రసీదు తప్పకుండా ఇవ్వాలని వ్యవసాయ అధికారులు ఆదేశించారు స్టాక్ రిజిస్టర్ లని బిల్లు పుస్తకాలని కంపెనీల అనుమతి పత్రాలని తనిఖీ చేశారు గో డౌన్ లో ఉన్న విత్తనాల ప్యాకెట్లు కి స్టా కుబుక్ లో ఉన్న వివరాలని సరిచూశారు నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే అటువంటి డీలర్ల లైసెన్సు రద్దు చేస్తామని తెలియజేశారు రైతులు అందరూ కూడా రాత్రి పూట గ్రామాలలో జీబులో వచ్చి అమ్మే వాళ్ళ దగ్గర విత్తనాలు కొనకూడదు లైసెన్సు కలిగిన వారి దగ్గర మాత్రమే విత్తనాలు కొనాలని వారు తెలియజేశారు వీరి వెంట మండల వ్యవసాయ అధికారి లక్ష్మీనారాయణ రైతు భరోసా కేంద్రాల సిబ్బంది విన్ని బాబు. రవితేజ ఉన్నారు

# మాచర్ల మండలంలో జరిగిన "జలశక్తి అభియాన్ - నారీశక్తి సే జలశక్తి" కార్యక్రమం

జనసముద్రంన్యూస్, జులై 30, పల్నాడు జిల్లా, మాచర్ల. మాచర్ల మండలంలో " జలశక్తి అభియాన్". "నారి శక్తి సే జల శక్తి " కార్యక్రమము లో భాగంగా నీటి పొదుపు మరియు సంరక్షణ పనులు గురించి స్లోగన్ లతో ర్యాలీ నిర్వహించడం జరిగినది. తదుపరి గౌరవ ఎంపీడీవో సరోజినీదేవి అందరితో "జల ప్రతిజ్ఞ " చేయించారు.

ఈ కార్యక్రమములోఇవో , పీఆర్ & అర్ది కోటేశ్వరరావు, ఐటీడీఏ ప్రత్యేక అధికారి ఎంవీ రాజు, ఉపాధి హామీ ఎ.పి. ఒ. నాగ శ్రీనివాస్ , వెలుగు ఇన్ ఛార్జ్ ఏపీఎం దాసు, యానిమేటర్స్ , డ్వాక్రా మహిళలు, ఉపాధి హామీ



సిబ్బంది మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయుడు దొడ్డా శ్రీనివాసరావు కన్నుమూత



జనసముద్రంన్యూస్, జులై 30, పల్నాడు జిల్లా, మాచర్ల. తోటి సీనియర్ పాత్రికేయుడు దొడ్డ శ్రీనివాసరావు అకాల

**- కొత్తమాసు శ్రీరాంమూర్తి ఆధ్వర్యంలో తోటి పాత్రికేయుడి మృతి కి ఏపీడబ్ల్యూజే బృందం ఘన నివాళి**

మరణానికి చింతిస్తూ ఏపీడబ్ల్యూజే మాచర్ల నియోజకవర్గం అధ్యక్షులు కొత్త మాసు శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో పాత్రికేయ బృందం ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పలువురు ఎలక్ట్రానిక్ &ప్రింట్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి రైతుకు వ్యవసాయ రుణాలను మాఫీ చేయాలి

జనసముద్రం జూలై 30:డిండి:

నల్లగొండ జిల్లా డిండి మండలం బావుండ్లపల్లి గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ నిర్మాణ శాఖ సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి శ్రీనివాస్ రెడ్డి సభాధ్యక్షత వహించగా, ముఖ్య అతిధులుగా సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.డీ మైనొద్దీన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ

గ్రామ శాఖలో పార్టీ బలోపేతం దిశగా అడుగులు వేయాలని సూచించారు.రానున్న స్థానిక ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని సమస్యలు ఏమన్నా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.వార్డు నుండి మొదలు పెడితే సర్పంచిగా పోటీ చేసే విధంగా అందరూ సిద్ధం కావాలని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటినుండి 09-12-2023 రోజు వరకు వ్యవసాయ రుణాలు తీసుకున్న అర్హులైన




ప్రతి రైతుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రెండు లక్షల పూర్తి రుణమాఫీని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు కోరారు.అనంతరం నూతనంగా గ్రామశాఖ సిపిఐ కార్యదర్శిగా ఏటెల్లి వెంకటయ్య ను ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram